ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



94906 17873

ప్రజలకు మరింత చేరువగా పోలీసు వాట్సాప్ సేవలు

జిల్లా పోలీసు శాఖ వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనికోసం ప్రత్యేకంగా 94906 17873నెంబరును కేటాయించింది. జిల్లా.. సబ్‌డివిజన్ల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేస్తోంది. ఎక్కడ, ఎలాంటి నేర ఘటనలు జరిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగినా ఆయా గ్రూపుల్లో పోస్ట్ చేస్తే చాలు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగుతారు.

- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి

● ప్రాథమికంగా జిల్లా స్థాయిలో 172, సబ్ డివిజన్ స్థాయిలో 354 గ్రూపులు ఏర్పాటు

● 6 నెలల్లో 2 లక్షల మందిని చేర్చేలా చర్యలు

వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకొచ్చారు. అదే ఆలోచనతో ఎస్పీ హర్షవర్ధన రాజు పోలీసు శాఖలోనూ వాట్సాప్ సేవలు ప్రారంభించారు. జిల్లాలోని మారుమూల పల్లెల నుంచి పట్టణాల వరకు పోలీసు వాట్సాప్ ద్వారా శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయనున్నారు. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి తద్వారా పోలీసులకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా, ఎక్కడ నేరాలు జరిగినా, దోపిడీలు, దొంగతనాలు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు, చైన్ స్నాచింగ్‌లు, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక పరమైన నేరాలు, భూ ఆక్రమణలు, దందాలు.. ఇలా ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు తెలిపి సమస్య పరిష్కారానికి కృషి చేయడానికి వాట్సాప్ సేవలు ఉపయోగపడతాయి. స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో అన్ని వర్గాల ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, కవులు, రచయితలు, సీనియర్ సిటిజన్లు, మీడియా ప్రతినిధులు, ఆటో, లారీ, కారు, బస్సు డ్రైవర్ల యూనియన్లు, చాంబర్ ఆఫ్ కామర్స్, ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు ఇలా అన్ని రకాల వర్గాలను గ్రూపుల్లో చేర్చనున్నారు. వారి నుంచి అవసరమైన సమాచారం రాబట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే సబ్ డివిజన్ స్థాయిలో 354 వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి వాటి ద్వారా దాదాపు 54,210 మంది సభ్యులను చేర్చారు. ఎస్పీ నేతృత్వంలోని జిల్లా స్థాయి గ్రూపులో 172 వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి వాటి ద్వారా దాదాపు 25,000 మందిని చేర్చారు. రానున్న ఆరు నెలల కాలంలో రెండు లక్షల మందిని సభ్యులుగా చేర్చేదిశగా చర్యలు చేపట్టారు. వాట్సాప్ గ్రూపులపై సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించడానికి త్వరలో పట్టణాలు, పల్లెలు, నగరాల్లోని సర్కిళ్ళు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్ళు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఫ్లెక్సీలు, బ్యారికేడ్లు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ హర్షవర్ధన రాజు 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఎక్కడైనా ఎలాంటి ఘటన జరిగినా సంబంధిత పోలీసులు ఆయా గ్రూపుల్లో ఫొటోలు, నేరాలు జరిగిన తీరుపై సమాచారం అందులో పోస్టు చేస్తారు. తద్వారా మళ్ళీ అలాంటి ఘటనలు జరగకుండా ప్రజలు, వ్యాపారులు, వర్తక వాణిజ్య సంస్థల ప్రతినిధులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశాలు వుంటాయని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు.



నేడు, రేపు భానుడి భగభగలు

జిల్లావ్యాప్తంగా శని, ఆదివారాల్లో భానుడి భగభగలు జనాన్ని ఠారెత్తించనున్నాయి. శుక్రవారం జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు దారుణంగా అనిపించినప్పటికీ వాతావరణ శాఖ విడుదల చేసిన జాబితా ప్రకారం ఏ మండలంలోనూ ఎండ వేడిమి 40 డిగ్రీలకు చేరలేదు.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

● నేడు మూడు చోట్ల 41 డిగ్రీలు దాటనున్న ఉష్ణోగ్రతలు.. మరో 14 మండలాల్లో 40కిపైగా

● రేపు ఎనిమిది మండలాల్లో అదే పరిస్థితి

నేడు: జిల్లాలోని మొత్తం 34 మండలాలకు గానూ సగం అంటే 17 మండలాల్లో పగటి ఉష్ణోగ్రతలు శనివారం 40 డిగ్రీలు దాటనున్నాయి. ముఖ్యంగా గూడూరు, బాలాయపల్లి, ఓజిలి మండలాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉండనుంది. గూడూరులో 41.3 డిగ్రీలు, బాలాయపల్లి, ఓజిలి మండలాల్లో 41 డిగ్రీలు చొప్పున ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే దొరవారిసత్రం, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లో 40.9 డిగ్రీలు వంతున, చిట్టమూరు, సూళ్లూరుపేట మండలాల్లో 40.7 డిగ్రీలు, బీఎన్ కండ్రిగ, చిల్లకూరు, తొట్టంబేడు మండలాల్లో 40.6 డిగ్రీలు, డక్కిలి, వరదయ్యపాలెం, వెంకటగిరి మండలాల్లో 40.5 డిగ్రీలు, సత్యవేడులో 40.3, శ్రీకాళహస్తి, వాకాడు మండలాల్లో 40.1 డిగ్రీలు చొప్పున ఉష్ణోగ్రతలు నమోదవుతాయని సంబంధిత శాఖ అంచనా వేసింది.

రేపు: జిల్లాలో ఆదివారం కూడా ఎనిమిది మండలాల్లో వేసవి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. మండలాల వారీగా చూస్తే.. గూడూరులో 40.8 డిగ్రీలు, బాలాయపల్లిలో 40.7, ఓజిలి, డక్కిలి మండలాల్లో 40.4 డిగ్రీలు, వెంకటగిరిలో 40.3, తొట్టంబేడు, పెళ్లకూరు మండలాల్లో 40.2 డిగ్రీలు, నాయుడుపేటలో 40 డిగ్రీలు వంతున పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది. నడి వేసవి మొదలు కావడంతో పగటి ఉష్ణోగ్రతలు, ఉక్కపోత, వడగాడ్పులు వంటివి పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజానీకం ముందు జాగ్రత్త పాటించాల్సిన అవసరముంది.

బంగారు రథంపై

మెరిసిన మలయప్ప



స్వర్ణరథంపై ఊరేగుతున్న ఉత్సవర్లు

వసంత మండపంలో హారతులు

వార్షిక వసంతోత్సవాల్లో రెండో రోజైన శుక్రవారం ఉదయం బంగారు రథంపై దేవేరులతో కలిసి మలయప్ప ఊరేగారు. ఉదయం 8 నుంచి రెండు గంటల పాటు సాగిన స్వర్ణరథోత్సవంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వసంత మండపంలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో ఉత్సవర్లను అభిషేకించారు. చివరిరోజు శనివారం శ్రీభూదేవి సమేత మలయప్పస్వామితో పాటు రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి, శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవర్లకూ స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

నేడు 'ఇంటర్' ఫలితాలు

తిరుపతి(విద్య), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు శనివారం ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. జిల్లాలో 32,213 మంది ప్రథమ.. 30,548 మంది ద్వితీయ.. మొత్తం 62,761 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. వీరంతా ఫలితాల కోసం ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

వాట్సప్ గవర్నెన్స్‌లోనూ చూసుకోవచ్చు

ప్రభుత్వ వెబ్‌సైట్లు, ఎస్ఎంఎస్‌లతో పాటు ఈ ఏడాది ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్‌లోనూ ఇంటర్ ఫలితాలు తెలుసుకోవచ్చు.'మనమిత్ర' నెంబరు 95523 00009కి ఏజీ అని మెసేజ్ పంపించి తద్వారా వచ్చే సేవల్లో విద్యను ఎంచుకోవాలి. తన హాల్‌టికెట్ నంబరును విద్యార్థి సెండ్ చేస్తే ఫలితాలను పీడీఎఫ్ రూపంలో పొందొచ్చు.

నేడు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వర్కింగ్ డే

తిరుపతి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెండవ శనివారమైన 12వ తేదీ జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్స్‌కు సంబంధించిన అన్ని రకాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు 14 నుంచి దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 14వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చెన్నయ్య తెలిపారు. మండల, మున్సిపల్, జిల్లా కమిటీ స్థాయిలో నిబంధనలు, లక్ష్యం మేరకు ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు.

శ్రీసిటీ పరిధిలో ఆస్తిపన్నుపై

పంచాయతీలకు 50 శాతం వాటా

● 15 గ్రామ పంచాయతీలకు తీపి కబురు

తిరుపతి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): శ్రీసిటీ ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలోని 15 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. శ్రీసిటీ పరిధిలో ఇకనుంచి చేపట్టే ఆస్తిపన్ను వసూళ్లలో 50 శాతం వాటా సంబంధిత పంచాయతీలకు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 2004-09 నడుమ అప్పటి చిత్తూరు జిల్లాకు చెందిన సత్యవేడు, వరదయ్యపాలెం, నెల్లూరు జిల్లాకు చెందిన తడ మండలాల పరిధిలో శ్రీసిటీ ఏర్పాటైన సంగతి తెలిసిందే. సత్యవేడు మండలానికి చెందిన ఏడు, వరదయ్యపాలెం మండలానికి చెందిన ఆరు, తడ మండలానికి చెందిన రెండు చొప్పున మొత్తం 15 పంచాయతీల పరిధిలో శ్రీసిటీకి భూములు కేటాయించారు. ఆ గ్రామాలు, భూములకు సంబంధించిన రికార్డులు ఇతర అంశాల నియంత్రణ అధికారాలను 2009 ఫిబ్రవరి 21న రాష్ట్ర ప్రభుత్వం ఆయా పంచాయతీల నుంచి తొలగించి శ్రీసిటీ ఐలాకు అప్పగించింది. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీగా పిలిచే ఈ విభాగం ఏపీఐఐసీ పరిధిలో ఉండి సంబంధిత పంచాయతీల విధులు, బాధ్యతలు, అధికారాలు చెలాయిస్తుంది. ఆ సందర్భంగా శ్రీసిటీ పరిధిలో ఐలా వసూలు చేసే ఆస్తి పన్నులో పంచాయతీలకు ఎంత వాటా చెల్లించాలనే విషయాన్ని ప్రస్తావించలేదు. దీనిపై పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. శ్రీసిటీ పరిధిలో ఐలా వసూలు చేసే ఆస్తి పన్నులో 65 శాతం వాటా ఐలాకు, మిగిలిన 35 శాతం ఆయా పంచాయతీలకు కేటాయించాలని ఆ లేఖలో ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా ఈ ఏడాది ఫిబ్రవరి 17న పంచాయతీరాజ్ కమిషనర్ ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీసిటీ పరిధిలోని గ్రామ పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి, అభివృద్ధి కోసం ఆస్తి పన్నులో 50 శాతం వాటా కేటాయించాలని అభ్యర్థించారు. ఈ అంశాన్ని పరిశీలించిన ప్రభుత్వం శ్రీసిటీ ఐలా వసూలు చేసే ఆస్తిపన్నులో 50 శాతం ఐలాకు, 50 శాతం పంచాయతీలకు వాటాలుగా నిర్ణయిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకనుంచీ శ్రీసిటీ పరిధిలోని 15 పంచాయతీలకు ఆర్థికంగా గణనీయమైన లబ్ధి చేకూరనుంది. శ్రీసిటీ పరిధిలోని తడ, సత్యవేడు, వరదయ్యపాలెం మండలాలు మూడు ఇపుడు తిరుపతి జిల్లాలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

లబ్ధి కలిగే పంచాయతీలు

సత్యవేడు మండలం: ఇరుగుళం, చెరివి, చిగురుపాలెం, ఆరూరు, అప్పాయపాలెం, మల్లావారిపాలెం ఈస్ట్, మాదనపాలెం

వరదయ్యపాలెం మండలం: చిలమత్తూరు, తొండూరు సొసైటీ, మత్తేరిమిట్ట, బత్తలవల్లం, అగ్రహారం, మోపూరుపల్లి

తడ మండలం: తడ, పూడి

ఇసుక అక్రమ రవాణా మళ్లీ మొదలు

పిచ్చాటూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పిచ్చాటూరు మండలం అరుణానది పరివాహక ప్రాంతాల్లో వారం రోజులుగా సద్దుమణిగిన ఇసుక అక్రమ రవాణా మళ్లీ మొదలైంది. ఎస్ఐ వెంకటేశ్వర్లు చొరవతో ఇసుక తరలిస్తున్న రహదారులకు కందకాలు తవ్వించడం.. వాటిని ధ్వంసం చేయడంతో కొంత కాలం అక్రమ రవాణా ఆగింది. మామూలుగా అడవికొడియంబేడు నుంచి తరలించే ఇసుకను.. ఈ సారి రూటు మార్చి పులియకుండ్రం నుంచి తరలించడం ప్రారంభించారు. దీంతో కొందరు రైతులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా, వారిపై ఇసుక మాఫియా దాడులకు పూనుకోవడంతో, వారు భయపడి వదిలేశారు. పగటిపూట ఉచిత ఇసుక సాకుతో ట్రాక్టర్ల ద్వారా తరలించి అడవిశంకరాపురం వెళ్లే మార్గంలో డంపు చేస్తున్నారు. ఆ ఇసుకను రాత్రి వేళల్లో భారీ వాహనాల ద్వారా తమిళనాడు తరలిస్తున్నారు. గతంలో ప్రధాన రహదారుల గుండా పోవడంతో అధికారులు, గ్రామస్తులు అడ్డుకుంటారని భయం ఉండేది. ఇప్పుడు తచ్చూరు-చిత్తూరు సిక్స్‌లేన్ జాతీయ రహదారిపైకి ఎక్కేస్తే ఎదురేలేదు. ఇసుక కోసం 30 అడుగుల మేర తవ్వుతుండటంతో నది పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బ తినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ వీరు ఖాతరు చేయడం లేదు.

అడవి శంకరాపురం మార్గంలో డంపు చేసి ఉన్న ఇసుక



నడక దారిలో భారీ కొండచిలువ



అలిపిరి కాలినడకదారిలో కొండచిలువ పట్టుబడింది. ఏడోమైలు వద్ద రోడ్డుపైకి శుక్రవారం తెల్లవారుజామున 14 అడుగుల పొడవైన కొండచిలువ వచ్చింది. దీంతో వాహనదారులు, కాలినడక భక్తులందరూ హడలిపోయారు. సుమారు 15 నిమిషాల పాటు వాహనాలు కూడా నిలిచిపోయాయి. పాములు పట్టే టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగి భాస్కర్‌నాయుడికి సమాచారం ఇవ్వడంతో, ఆయన అక్కడికి చేరుకుని పామును చాకచక్యంగా పట్టుకున్నాడు. అనంతరం పామును అవ్వాచారి కోన లోయలో విడిచిపెట్టారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

15నుంచి చేపల వేట బంద్

కోట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సముద్రంలో చేపలు, రొయ్యలు గుడ్లు పెట్టడం, సంతానోత్పత్తి దృష్ట్యా ఈనెల 15నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజుల పాటు సముద్రంలో చేపల వేటను నిషేధిస్తున్నట్లు మత్స్యశాఖ ఎఫ్‌డీవో రెడ్యా నాయక్ తెలిపారు. సముద్ర జలాల్లోకి మెకనైజ్డ్, మోటరు బోట్లు వెళ్లరాదని, నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా విధించడమే కాకుండా ప్రభుత్వం డీజిల్ రాయితీని నిలిపివేస్తుందన్నారు.

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR :: ANANTHAPURAMU-515002 (A.P.)INDIA

e-Procurement Tender Notice

1	Laying of pipeline from bore point to mega sump near Workshop at JNTUA College of Engineering, Kalikiri, Chittoor Dist.With Tender ID No. 800193

Further Details can be seen at e-procurement market place i.e., www.tender.apeprocurement.gov.in.

Sd/- REGISTRAR

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను **ఏప్రిల్ 23, 2025**న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆముదాలవలస	
735962000567	పోతల గీతా కుమారి
శాఖ పేరు: అనంతపురం- బళ్ళారి రోడ్	
460462000194	అద్భుకట్ల మహమ్మద్ ముక్తియార్
శాఖ పేరు: అనంతపురం- రామ్‌నగర్	
355162003683	జనగాని వెంకటరాముడు
శాఖ పేరు: అనపర్తి	
067762017325	దుర్గాప్రసాద్ రెడ్డి పాడాల
శాఖ పేరు: బెండపూడి	
307162001531	దయాల రాజు
శాఖ పేరు: భూపాల్ నగర్	
306762000340	వడ్డే జయకృష్ణ
శాఖ పేరు: బొబ్బిలి	
395662002725	గొర్లె సురేష్
శాఖ పేరు: కడప	
067462011873	పెద్దం నారాయణ
శాఖ పేరు: డోన్	
794962000290	బోయ తూనే రామ్ గోపాల్
శాఖ పేరు: గూడూరు	
069262012176	బి కార్తీక్
శాఖ పేరు: గుంటూరు- పట్టాభిపురం	
722262000699	రాజ్‌కుమార్ యడవల్లి
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179762004775	ప్రత్తిపాటి శివబాబు
179762006407	దొడ్డ వెద్దిరాజు
179762006409	దొడ్డ వెద్దిరాజు
179762006408	దొడ్డ వెద్దిరాజు
శాఖ పేరు: జాల్లకల్లు	
307462001241	నల్లగొర్ల రాములమ్మ
శాఖ పేరు: కదిరి	
395462004187	సయ్యద్ నౌషాద్
395462003791	నంగి నారాయణరెడ్డి
395462004331	జె షేక్ షఫీన్
శాఖ పేరు: కాకినాడ- సర్పవరం	
247762001771	ముహరాజ్ కుమార్
శాఖ పేరు: కంభంపాడు	
307662000635	అనిల్ కుమార్ సోమరాజు
శాఖ పేరు: కందుకూరు	
069762019227	అత్మకూరి నరేంద్ర
069762021124	పొట్టూరి మధు
069762019803	అంధ్ర మాల్యాద్రి
069762022764	గడి సుబాషిణి
శాఖ పేరు: కనిగిరి	
069862017149	చెంబేటి ప్రతాప్
శాఖ పేరు: కర్నూలు	
027962019835	బి మధుసూదన్ నాయుడు
శాఖ పేరు: మాచర్ల- ఆంధ్రప్రదేశ్	
377062004219	కంభంపాటి సత్యనారాయణ
శాఖ పేరు: నాయుడుపేట	
069462012205	పులుగుల్ల వెంగయ్య
శాఖ పేరు: నందలూరు	
177562000810	నేరిసెల సుమీల్
శాఖ పేరు: నంద్యాల	
068862011561	గడిగరేవుల శివరామయ్య
శాఖ పేరు: నరసన్నపేట	
751962000974	సుగ్గు సుధాకర్ రెడ్డి
751962000969	జమ్మన హేమకుమారి
శాఖ పేరు: పలాస	
069962011316	గుమ్మడి విజయ శ్రీ
069962011656	తమడ భాస్కరరావు
శాఖ పేరు: పిఠాపురం	
400862003469	అంబటి మంగి రెడ్డి
శాఖ పేరు: పోలరంకి	
236862002116	తుమ్మల మురళి
శాఖ పేరు: పుల్లంపేట	
204662000657	నల్లం నాగేశ్వరి
శాఖ పేరు: రాజమండ్రి-దన్వాయిపేట	
118562004904	బొక్క చిన్న వెంకటరమణ
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362016139	మేడపాటి సత్య నారాయణ రెడ్డి
శాఖ పేరు: రమణక్కపేట	
406562001585	కొప్పిశెట్టి తాతారావు
శాఖ పేరు: రణస్థలం	
744062001081	ముంగం చిన్నారావు
శాఖ పేరు: రాయచోటి	
395762004282	నల్లమల శ్రీలక్ష్మి
శాఖ పేరు: రేపల్లె	
400162003852	దొప్పర మహిమ రాజు
400162004291	దొప్పర మహిమ రాజు
400162004299	దుప్ప చిన్నా
శాఖ పేరు: శ్రీకాళహస్తి	
375862003587	వి సుజిత్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162006786	సుదేపల్లి శ్రీనివాసరావు
శాఖ పేరు: తిరుపతి	
630962040336	నలంజ అశోక్ కుమార్
శాఖ పేరు: తిరువూరు	
395962002101	దిరిసపు సత్య నారాయణ రెడ్డి
శాఖ పేరు: తుని	
197962013188	మల్లిడి దుర్గా భవాని
శాఖ పేరు: విజయవాడ- ఏలూరు రోడ్	
180362002505	రమేష్ కుమార్ ప్రజాపత్
180362002583	ఎం సోమశేఖర్ రావు
శాఖ పేరు: విజయవాడ- సత్యనారాయణపురం	
745362000689	భూలక్ష్మి గద్దం
శాఖ పేరు: వినుకొండ	
395062001454	భూక్యా విష్ణు నాయక్
శాఖ పేరు: విశాఖపట్నం- అచ్యుతాపురం	
421062001039	దబ్బి రవి కుమార్
శాఖ పేరు: విశాఖపట్నం- సుజాతనగర్	
428262000988	సురాడ రాజేష్
శాఖ పేరు: వొమ్మంగి	
307262002492	పట్నాల రాజ మణికంఠ
శాఖ పేరు: పుయ్యూరు - ఆంధ్రప్రదేశ్	
375962000815	షేక్ ఇబ్రహీం
శాఖ పేరు: యర్రగుంట్ల	
131062001350	గోపి సెట్టి చిన్న నాంచారయ్య
131062006776	దాసరి బాల నాగన్న
శాఖ పేరు: డోంబివాలి-శిల్ పాట	
340462002114	శ్రీకాంత్ బాబు వామనగుంట
శాఖ పేరు: హైదరాబాద్- బహదూర్ పురా	
736262000555	మహ్మద్ అబ్దుల్ రషీద్ సిద్దిఖీ
శాఖ పేరు: హైదరాబాద్-కూకట్‌పల్లి	
631262037377	పెపిడేవి వీర వెంకట బాబీరాజు
శాఖ పేరు: హైదరాబాద్-మాతృశ్రీ నగర్ కాలనీ	
468262000151	సాయిరెడ్డి చిట్టెపు
శాఖ పేరు: జనగాం	
070362016622	బుర్ర సిద్దులు
070362017515	వేముల్ల సత్యనారాయణ రెడ్డి
శాఖ పేరు: కుంతి	
260562000764	పాలెటి గోపి
శాఖ పేరు: నందిగ్రామ్	
223262002679	పూర్ణ రాములు
శాఖ పేరు: నరసంపేట	
092162033300	వారెళ్ల రవీందర్
శాఖ పేరు: నవశేవా-Jnpt	
147962001401	పొన్నగంటి వీర వెంకట సురేంద్ర
శాఖ పేరు: పరాన్‌కోట్- దల్హౌసీ రోడ్	
393062000254	మూడడ్ల శివ కుమార్
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262006498	వీరబోయిన శ్రీనివాస్

తేది: 12.04.2025
ప్రదేశము: అనంతపురం, అన్నమయ్య, బాపట్ల, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, గుంటూరు, కాకినాడ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, వై.యస్.ఆర్ కడప, కరీంనగర్, మేడార్, నరసంపేట, ప్రకాశం, వరంగల్, పశ్చిమ గోదావరి, హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఘనంగా పూలే జయంతి


పూలేకు నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

చంద్రగిరి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): చంద్రగిరిలోని టవర్ క్లాక్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు వెంకటముని మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏదో ఒక విశ్వవిద్యాలయానికి పూలే పేరు పెట్టాలని కోరారు. చంద్రగిరిలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. స్వమాక్స్ సీఈవో సంగీత విశ్వనాథం, కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ మురగయ్య, మాజీ ఎంపీటీసీ బుజ్జి, బీజేపీ నాయకులు దొరస్వామి, వెంకటాద్రి, రామ్మూర్తి, గోపాల్, సత్య, టీపీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కాళింగమర్దన అలంకరణలో రామయ్య దర్శనం


ఊంజల్ సేవకు విచ్చేస్తున్న ఉత్సవర్లు

చంద్రగిరి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): చంద్రగిరిలోని కోదండ రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం రాములవారు కాళింగమర్దన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం స్వామి, అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకట్ల కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తిని కాళింగమర్దన అలంకరణ చేసి వివిధ రకాల పుష్పాలతో ముస్తాబుచేసి ఊయలలో ఆశీనుల్ని చేసి కన్నుల పండువగా ఊంజల్ సేవ జరిపించారు. డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునిహరిబాబు, అర్చకులు శ్రీనివాసభట్టర్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా లక్ష్మీకుబేర హోమం


ప్రత్యేక అలంకరణలో కాళభైరవుడు

రామచంద్రాపురం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రాయలచెరువుకట్ట శ్రీశక్తి పీఠం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం లక్ష్మీకుబేర స్వర్ణ ఆకర్ష కాలభైరవ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయంలో మరకత శక్తి కాళీ అమ్మవారితో పాటు ప్రత్యుంజర, తిరుమంజనం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేపట్టారు ఉదయం 9 గంటలకు వేద పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య హోమం నిర్వహించగా మధ్యాహ్నం 12 గంటలకు కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతిస్వామి, శక్తీపీఠాధీశ్వరి రమ్యా నందభారతి స్వామి పూర్ణాహుతితో హోమం ముగించారు. మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమం, సాయంత్రం అమ్మవారి ఊంజల్‌సేవ జరిగింది. రాత్రి పీఠాధిపతులు భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. పీఠం కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

బోరుమోటార్ల వైర్ల చోరీ

పాకాల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దామలచెరువు పంచాయతీ మబ్బునాయనిపల్లె, గొల్లపల్లె సమీపంలోని వ్యవసాయ పొలాల్లో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బోరు మోటార్ల వైర్లు చోరీ చేశారు. రైతులు బి.చంద్రబాబు, వెంకటమండడి, కేఎస్ మస్తాన్, సుబ్రమణ్యంలకు చెందిన మోటార్ల వైర్లు చోరీ చేశారు. అలాగే రెండు పంచాయతీ తాగునీటి బోర్లకు అమర్చిన వైరు కట్‌చేసి తీసుకెళ్లిపోయారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాకాల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మెయింటెన్స్ కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ జీవన్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

కావలెను
మీరు 10th క్లాస్ పాస్ అయి ఉన్నారా ! అయితే LIC భీమా సఖీ (జీతం + కమీషన్) కొరకు సంప్రదించండి. AKCS రెడ్డి, LIC of India, Tirupati. Cell : 90599 19948.
AJT - 1140

CHANGE OF NAME
I, YANAMALA VEDAVATHI W/o NELANAKULA VENKATESWARLU R/o Jorepalli, Rapur (M), Nellore (D), AP, have changed my name from YENAMALA VEDAVATHIE to YANAMALA VEDAVATHI (New Name)
AJT - 1139

CHANGE OF NAME
I, AVULA BHASKAR REDDY S/o Late AVULA NARAYANA REDDY, Resident of 13 -143 /A, Madanapalli Road, Palamaner Town & Mandal 517408 Chittoor (Dist) A.P. I have changed My Name from AVULA BHASKAR REDDY (Old Name) to AVALA BHASKAR REDDY (New Name).
AJT - 200958

వధువు కావలెను
తిరుపతి, వయసు 42, ప్రైవేటు ఉద్యోగం, రెండు సొంత ఇండ్లు ఉన్నవి. మొదటి పెళ్లి, కుల పట్టింపు లేదు. మొదటి, రెండో పెళ్లి వధువు పిల్లలు లేని వధువు పర్వాలేదు. వరుడికి వధువు కావలెను. సంప్ర 88863 35559
AJT - 200798

PLOTS FOR SLAE
6 లక్షలకే తిరుపతి IIT, IISER విద్యా సంస్థల ప్రక్కన ఫైనల్ అప్రూవ్డ్‌తో ప్లాట్లు డైరెక్ట్ ఓనర్ స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 95027 74175 / 79959 92114.
AJT - 1135

వివాహ పరిచయవేదిక
వివాహ పరిచయ వేదిక 13-4-2025వ తేది, ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 PM వరకు రాయల బలిజ సంక్షేమ సంఘం, పద్మావతి వివాహ పరిచయ వేదిక. AGK బిల్డింగ్, గాంధీ రోడ్డు, తిరుపతి నందు ఆకుల సతీష్ కుమార్ అధ్వర్యంలో జరుగును. సంప్ర. : 87122 33082, 98663 55781, 99127 61533.
AJT - 1128

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 227139

ప్లాటు కొనబడును
నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డు, కనుపర్తిపాడు, కాకుటూరు, బుజబుజ నెల్లూరు, ఫైపాడు రోడ్డు ఏరియాలోని ప్లాటు కొనబడును. సం.ప్ర. 93464 48054, 79812 46665
AJR-205744

స్థలం అమ్మకము
Tirupati Near Vadamalapet Toll Gate off NH 205, 2.5 Acrs high rise land, Suitable for School, College any Commercial activites : Contact : 9445253860.
AJG-210708

BUSINESS OFFER
★ లాభదాయకమైన వ్యాపారం ట్రిపుల్ ఫైవ్ - లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబీ డైపర్ మెషిన్ స్థాపించండి. ఫ్యాక్టరీ ఉద్యోగ్ బై బ్యాక్ అగ్రిమెంట్. (Govt. అప్రూవ్డ్) ఫోన్: 8376001873, 9643010487, 8376089771, 011-25920179
AJH-003082

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

రీ సర్వే సమగ్రంగా చేపట్టండి



రీసర్వేపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

భాకరాపేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): భూముల రీ-సర్వేను సమగ్రంగా చేపట్టాలని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కృపాకర్ అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం దిగువూరు గ్రామంలో రీ-సర్వేపై శుక్రవారం ర్యాలీ నిర్వహించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 15 నుంచి నాలుగు బృందాలు పనిచేస్తాయన్నారు. రైతుల వద్ద ఉన్న డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులను సరి చూసుకుని సర్వే నిర్వహిస్తామన్నారు. రోజుకు 20 ఎకరాల వరకు సర్వే చేస్తామన్నారు. డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చంద్రబాబు, డీటీ వాసుదేవ కుమార్, ఆర్ఐ జానకీరామ్, సర్వేయర్ గణేశ్, వీఆర్వో మునిరత్నం పాల్గొన్నారు.

పూలేకి ఘన నివాళి


పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న అంబేద్కర్ భవన కమిటీ నాయకులు

పాకాల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవనం ఆధ్వర్యంలో పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భవన కమిటీ అధ్యక్షుడు జి.అంజినేయులు మాట్లాడుతూ మహిళలకు విద్య, సాధికారిత కోసం కృషిచేసిన మహనీయుడు పూలే అన్నారు. మహిళల కోసం దేశంలో తొలి పాఠశాల నెలకొల్పి సావిత్రిబాయ్ చేత బోధన చేయించారని కీర్తించారు. ● కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ రహమతుల్లా, కేవీఈఎస్ నాయకులు మధుసూదన్‌రావ్, ప్రసాద్, నరేంద్ర, అంబేద్కర్ భవన కమిటీ నాయకులు గణేష్, నాగరాజ, గోపాలయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం ప్రారంభం



తిరుపతిరూరల్, ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి): తనపల్లె గుట్టపై వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపం, కళ్యాణకట్ట, చైర్మన్ కార్యాలయాలను శుక్ర వారం ఎమ్మెల్యే పులివర్తినాని ప్రారంభించారు. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలచంద్రారెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రారంభించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో బాబ్జీ

పాకాల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియ ప్రారంభించాలని ఎంఈవో బాబ్జీ కోరారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలు, అందుతున్న విద్యా బోధన, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తల్లి దండ్రులకు వివరించి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుమలత, నరసింహారెడ్డి, కుమార్‌రెడ్డి, జయచంద్ర, సీఆర్పీలు పాల్గొన్నారు.

వేడుకగా అమ్మవారికి తిరుచ్చి ఉత్సవం



తిరుచానూరు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తిరుచానూరులోని పద్మావతి వారికి శుక్రవారం సాయంత్రం అత్యంత వేడుకగా తిరు వీధి ఉత్సవం జరిగింది. ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి మూలవర్లకు నేత్రపర్వంగా అర్చకులు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లకు కల్యాణోత్సవం జరిగింది. మధ్యాహ్నం తిరుమంజనం నిర్వహించారు. సర్వ అలంకార శోభితురాలైన అమ్మవారు బంగారు తిరుచ్చిపై కొలువుదీరి తిరు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో దేవ రాజులు, సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, బాబు స్వామి, మణికంఠస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సుబాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

మీరు చెప్పినవి అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకొంటారా?

● భూమనకు భానుప్రకాష్‌రెడ్డి సవాల్



మీడియాతో మాట్లాడుతున్న భానుప్రకాష్‌రెడ్డి

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీ గోశాలలో వందకుపైగా గోవులు మృతిచెందాయని మీరు చేసిన ఆరోపణలు అబద్ధమైతే రాజకీయాలనుంచి తప్పుకుంటారా అంటూ భూమన కరుణాకరరెడ్డికి టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి సవాల్ విసిరారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టీటీడీ మాజీ చైర్మన్ అయిన భూమన ఇలా అబద్ధాలు చెప్పడం దారుణమన్నారు. గోశాలకు వెళ్లి రికార్డులను చూసి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. ఆయన ఎప్పుడు వస్తారో చెబితే తానూ వస్తానని, వాస్తవాలను పరిశీలిద్దామన్నారు. అనారోగ్యంతో కొన్ని గోవులు మరణించిన మాట వాస్తవమేనని, ప్రతి గోశాలలోనూ ఇలాంటివి సాధారణంగా జరుగుతుంటాయన్నారు. అయితే వందకుపైగా చనిపోయాయని ఆరోపణలు చేయడం మంచిదికాదని హితవు చెప్పారు. గోశాలలో బక్కచిక్కి పోయింది గోవులు కాదని, వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు బక్కచిక్కిపోయారన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. అందుకే ఆ పార్టీని ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారని, తిరుపతిలో 63 వేల భారీ మెజారిటీతో ఓడించారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో శ్రీవారి ఆలయంలో అనేక అపచారాలు జరిగాయని, విచారణ పూర్తయ్యాక బయట పెడతానని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా టీటీడీ నిధులను స్టేట్ బాండ్ల రూపంలో వినియోగించి అక్రమాలకు పాల్పడింది వైసీపీ కాదా అని ప్రశ్నించారు. రూ.1100 కోట్ల టీటీడీ నిధులను దారి మళ్లించలేదా అని నిలదీశారు. 2015లో గోపూజ, గోతులాభారం కు తాము నాంది పలికితే ఆ ప్రాజెక్ట్‌ను పక్కనబెట్టింది వైసీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. దర్శనాలు, లడ్డు అమ్ముకుంటున్నారంటూ తనపై ఆరోపణలు చేసిన ఆయన.. మొన్నటి వరకు ప్రభుత్వంలో, టీటీడీ పాలక మండలిలో ఉన్నప్పుడు విచారణ జరిపి జైలుకెందుకు పంపలేదని నిలదీశారు. ఇలాగే టీటీడీపై అసత్యాలు ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బీజేపీ నాయకులు వరప్రసాద్, అజయ్‌కుమార్, పొనగంటి భాస్కర్, జీవన్ రాయల్, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

మా కడుపులు కొట్టొద్దు సారూ...

● టీటీడీ అటవీశాఖ అధికారులకు షికారీల విజ్ఞప్తి

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): 'మా కడుపు కొట్టొద్దు సారూ..' అంటూ తిరుమలలోని షికారీలు టీటీడీ అటవీశాఖ అధికారులను వేడుకున్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఓ షికారీ వ్యాపారుల సంఘం నేత రాధాకృష్ణ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లగా తాము తిరుమలలోని పాపవినాశనంలో యాత్రికులకు పూసలు, పిన్నీసులూ అమ్ముకుంటూ బతుకుతున్నామన్నారు. చీటికీ మాటికీ అటవీ శాఖ అధికారులు మా సరుకులను తీసుకెళ్లి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దుకాణాలను ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనధికారికంగా వ్యాపారాలు చేస్తున్నారంటూ గతేడాది అక్టోబరులో రూ.లక్షల విలువైన సరుకులను తీసుకెళ్లారన్నారు. వీరి నుంచి ఉన్నతాధికారులు తమకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. కొందరు డబ్బు వసూలు చేస్తూ అమ్మవారి గుడిచుట్టూ షాపులకు అనుమతిస్తున్నారని ఆయన ఆరోపించారు. పార్కింగ్ వసతి కల్పించకుండా రుసుములు, టోల్‌గేట్ ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. ఈ వివరాలను సమాచార హక్కు చట్టకింద అడిగితే దాడిచేసి చావగొడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో షికారీలు బాలు, చిన్నతంబి, ధర్మ, వెలియమ్మ, వెల్లిరాజు, గోపి, వెంకటేష్, మంచాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి


గాయపడిన సురేష్

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వమని కొద్ది రోజులుగా అడుగుతున్నాడని ఆగ్రహించి కత్తితో దాడి చేసిన ఘటన తిరుపతిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గిరిబాబు తెలిపిన ప్రకారం.. తిరుపతిలోని డీఆర్ మహల్ రోడ్డులో ఒక స్టోర్‌ను అన్నమయ్య జిల్లా గుర్రంకొండ సమీపంలోని కలిచెర్లకు చెందిన సురేష్ నిర్వహిస్తున్నారు. ఎస్టీవీ నగర్‌లోని ఓ పీజీ హాస్టల్‌లో ఉంటున్నారు. ఈ క్రమంలో చాంద్ బాషా వద్ద అప్పుడప్పుడు ఆహార పదార్థాలు కొనుక్కునేవారు. దీంతో వీరి మధ్య స్నేహం ఏర్పడింది. అదే సమయంలో వ్యాపారం పెంచుకోవడానికి రూ.20 వేలు అప్పు కావాలని చాంద్ బాషా కోరగా సురేష్ ఇచ్చారు. గురువారం రాత్రి సురేష్ తన స్టోర్ మూసి హాస్టల్‌కు వెళుతూ మార్గమధ్యంలో చాంద్‌బాషాను కలిసి తన అప్పు ఇవ్వాలని అడిగారు. తనను అప్పు అడిగే ధైర్యముందా అంటూ అప్పటికే మత్తులో ఉన్న చాంద్ బాషా కత్తితో సురేష్ కడుపుపై పొడిచాడు. స్థానికులు అడ్డుకుని సురేష్‌ను రుయాస్పత్రికి తరలించారు. పోలీసులు వస్తున్నారని తెలిసి చాంద్ బాషా పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూలేకి ఎస్పీ నివాళి



తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ హర్షవర్ధన్ రాజు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే సంఘసంస్కర్త, బీసీల అభ్యున్నతికి, కులవ్యవస్థ నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు.

రైతుల హామీలు అమలు చేయాలి


పతాకావిష్కరణ చేస్తున్న ఈశ్వరయ్య

తిరుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ఈశ్వరయ్య కోరారు. బైరాగిపట్టెడలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో రైతుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. స్వామినాథన్ కమిషన్ నివేదిక అమలు చేయకుండా నాటకాలు చేస్తున్నాయని మండిపడ్డారు. రైతుల రుణమాఫీ చేయాలని కోరారు. పెట్టుబడి సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఎ.రామానాయుడు, టి.జనార్దన్, పి.మురళి, సి.పెంచలయ్య, రాధాకృష్ణ, మహేంద్ర, శివారెడ్డి, రవి పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



తిరుపతి(నేర విభాగం), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరం జీవకోనలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందారు. అలిపిరి ఎస్ఐ లోకేష్ బాబు తెలిపిన ప్రకారం.. రాజీవ్ గాంధీ కాలనీలో శాంతమ్మ(64) నివాసం ఉన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం మృతి చెందారు. అనుమానాస్పద స్థితి మృతిగా అనుమానాలు వ్యక్తమయ్యాయి. అనారోగ్యంతో మరణించారా? లేకుంటే ఎవరైనా హత్య చేసి పడేశారా అనేది దర్యాప్తులో తేలాలి ఉందని ఎస్ఐ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించి కేసు నమోదు చేశారు.

పోలీసుల అర్ధరాత్రి తనిఖీలు



తిరుపతి(నేర విభాగం), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరంలో అర్ధరాత్రి గస్తీపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. నైట్ బీట్ అలిపిరి పోలీస్ స్టేషన్ సీఐ శ్రీరామ్ కిషోర్ అధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి దాటాక షాపు తెరిచి ఉన్నవారిపై చర్యలు చేపట్టారు. వాహనాలను తనిఖీ చేసి.. డాక్యుమెంట్లను పరిశీలించారు. మద్యం తాగి అర్ధరాత్రి తిరుగుతున్న వారికి హెచ్చరికలు జారీ చేశారు. మందుబాబులతో పాటు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎలాంటి తప్పు చేసినా సహించేదేదని మందుబాబులను, ఆకతాయిలను పోలీసులు హెచ్చరించారు.

తిరుమల సర్వీసుల్లో కండక్టర్ వ్యవస్థ సాధ్యమేనా?

పనిభారమంటున్న యూనియన్ నేతలు సంకటంలో ఆర్టీసీ అధికారులు




అలిపిరి బాలాజీ లింకు బస్టాండులో టికెట్ పొందడానికి బస్సు దిగుతున్న భక్తులు, కౌంటర్ వద్ద క్యూలో..

తిరుపతి(ఆర్టీసీ), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): తిరుమల బస్సుల్లో ప్రయాణికుల సౌకర్యార్థం కండక్టర్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై ఆర్టీసీ అధికారులు మల్ల గుల్లాలు పడుతున్నారు. విష్ణునివాసం ముందు బస్సు ఎక్కిన ప్రయాణికులకు మార్గమధ్యంలో టిక్కెట్ ఇవ్వరు. అలిపిరి లింకు బస్టాండు వద్ద దిగి ప్రత్యేక కౌంటర్‌లో టిక్కెట్ పొందుతున్నారు. ఆ తర్వాత కండక్టర్ వచ్చి తనిఖీ చేసి, డిస్పాచ్ చేస్తారు. అనంతరం అలిపిరి టోల్‌గేట్‌లో తనిఖీల కోసం మరోసారి దిగి ఎక్కాల్సివస్తోంది. ఇలా భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, వికలాంగులు అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో వారు ఆర్టీసీని కాదని ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో సకాలంలో బస్సులు నిండకపోవడంతో గంటల కొద్దీ విష్ణునివాసం వద్ద వేచి ఉండాల్సి వస్తోంది. ఇటీవల విజయవాడ ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పలరాజు ఈ విషయాన్ని ప్రత్యక్షంగా చూశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

● ససేమిరా అంటున్న యూనియన్ నేతలు

అలిపిరి లింకు బస్టాండు, విష్ణునివాసం వద్ద పనిచేసే 75మంది కండక్టర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ప్రతి బస్సుకూ కేటాయించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ముందు వచ్చిన బస్సులో కండక్టర్ ప్రవేశించి విష్ణునివాసం నుంచి బస్టాండు, లీలామహల్, కపిలతీర్థం, అలిపిరి గరుడా సర్కిల్లో డిస్పాచ్ చేస్తారు. ఎదురుగా వచ్చే బస్సులో మళ్లీ ఆ కండక్టర్ విష్ణునివాసం చేరుకునేలా రూట్‌మ్యాప్ రెడీ చేశారు. యూనియన్ నాయకులతో చర్చించగా ఈ విధానంతో పనిభారం పెరుగుతుందని చెప్పడంతో అధికారులు ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది. ప్రత్యామ్నాయ చర్యల గురించి ఆలోచిస్తున్నారు.



తుప్పుపట్టిన పార్కు ప్రధాన గేటు, గుంతలు తేలిన వీధులు

రిజిస్ట్రేషన్ కాలనీలో సమస్యల తిష్ట


నివాసాల మధ్య ప్రవహిస్తున్న మురుగునీరు

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఒకటో డివిజన్ పరిధిలోని రిజిస్ట్రేషన్ కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. 1992 అప్రూవల్ లే అవుట్‌తో ఈ కాలనీ ఏర్పడింది. అప్పటి నుంచి క్రమేణా విస్తరిస్తున్నా దానికి తగినట్లు సదుపాయాలు లేవు. పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని నగరపాలక సంస్థ పట్టించుకోకపోవడంతో అడవిలా మారిపోయింది. విష సర్పాలు సంచరిస్తున్నాయి. ప్రధాన రోడ్డుతో పాటు ఐదు వీధులు గుంతలు, రాళ్లు తేలిపోయాయి. వీధుల అంచుల్లో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. పారిశుధ్యం మచ్చుకైనా కానరావడం లేదు. ఎగువ నుంచి వచ్చే పెద్ద కాలువకు పైకప్పు లేకపోవడంతో వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు ప్రబలి కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. తాగునీరు ఉండడం లేదు. వీధి దీపాలు వెలగడం లేదు. లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాకాలం కాలనీ మధ్యలో మురుగునీరు ప్రవహిస్తోంది. ఈ సమస్యలను పలుమార్లు నగర కమిషనర్‌కు విన్నవించినా స్పందించడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. తక్షణం స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.

రుయాలో దోబీ నూతన భవన ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ రవిప్రభు

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): రుయాస్పత్రిలో నూతనంగా నిర్మించిన దోబీ నూతన భవనాన్ని సూపరింటెండెంట్ రవిప్రభు శుక్రవారం ప్రారంభించారు. రూ.4లక్షలతో దోబీ యంత్రాలకు మరమ్మతులు చేయించి నూతన భవనంలోకి మార్పించారు. ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ థియేటర్లలో, పడకలపై ఉపయోగించే వస్త్రాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు ఈ నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసీఎస్ఆర్ఎంవో శ్రీనివాస్, ఏఆర్ఎంవో హరికృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాష్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2 లలిత కుమారి పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): కస్తూర్బాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ రోడ్డులో శుక్రవారం అన్నదానం చేశారు. కస్తూర్బా గాంధీ ట్రస్టు చైర్మన్ పి.సి.రాయలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ ముని కృష్ణ, కూటమి నేతలు దేవనారాయణరెడ్డి, సామంచి శ్రీనివాస్, బండి మధుసూదన్‌రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, ఉమాపతి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి) : ఎన్జీవో కాలనీలోని కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజదర్బార్ శనివారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, నాయకులు తమ సమస్యలను నేరుగా తెలపాలని కోరారు.

వేడుకగా సీతారాముల కల్యాణం

తిరుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సదరన్ డిస్కం కార్యాలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణం నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సంప్రదాయ దుస్తులతో పాల్గొన్నారు. డైరెక్టర్లు వై.లక్ష్మీనరసయ్య, పఠాన్ అయూబ్ ఖాన్, సీజీఎంలు జె.రమణాదేవి, జానకిరామ్, ఆర్.పద్మ, ఎస్.శోభావాలంటీన, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్ నాయుడు, జీఎంలు ఎం.కృష్ణారెడ్డి, పి.మురళి, రామచంద్రరావు, శ్రీకాంత్, సురేంద్రరావు, నరేంద్రనాథ్ పాల్గొన్నారు.

13న బలిజ వివాహ పరిచయ వేదిక

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పద్మావతి వివాహ పరిచయ వేదిక ఆధ్వర్యంలో ఆకుల సతీష్ నేతృత్వంలో ఈ నెల 13వ తేదీన బలిజ వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు రాయల బలిజ సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గాంధీరోడ్డులోని ఏజీకే బిల్డింగ్‌లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈ వేదికకు హాజరై బలిజ కులస్తులు తమ పిల్లలకు చక్కటి తోడును ఎంపిక చేసుకోవచ్చని చెప్పారు. బయోడేటా, పెళ్లి కుమారుడు, కుమార్తెల పోస్టు కార్డు సైజు ఫొటోలు తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు సంఘం ప్రధాన కార్యదర్శి ఏవీ ప్రతాప్‌ను 9866355781లో సంప్రదించాలని సూచించారు. సంఘం ఉపాధ్యక్షుడు సుబ్బరామయ్య, చెన్నూరు సుబ్రహ్మణ్యం, అప్పిలి మురళి పాల్గొన్నారు.

నెలాఖరు వరకు 50 శాతం వడ్డీ మినహాయింపు

తిరుపతి, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నులను చెల్లిస్తే 50 శాతం వడ్డీ మినహాయింపు ఈ నెలాఖరు వరకు పొడిగించినట్లు కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో పెండింగ్ ఉన్న బకాయిలు ఏప్రిల్ 30వ తేదీ లోపు ఒకేసారి చెల్లిస్తే ప్రస్తుతమున్న వడ్డీపై 50 శాతం రాయితీ ఇస్తున్నామని పేర్కొన్నారు. సెలవు రోజుల్లోనూ నగరపాలక సంస్థలో కౌంటర్లు పని చేస్తాయని, ప్రజలు బిల్లులు చెల్లించాలని ఆమె కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తిరుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతి విద్యుత్ టౌన్ డివిజన్ పరిధిలో విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని తిరుపతి టౌన్ డివిజన్ ఈఈ వి.చంద్రశేఖరరావు తెలిపారు. టీకే స్ట్రీట్, కేకే లేఅవుట్, రైల్వే కాలనీ, సుందరయ్య నగర్, ఎస్వీ మెడికల్ కళాశాల, మెటర్నటీ, బర్డ్, స్విమ్స్, రుయా ఆస్పత్రులు, పద్మావతి మెడికల్ కళాశాల ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పచ్చదనం పడకేసింది..!





తిరుపతి నగరంలో రోడ్ల పక్కన పేవ్‌మెంట్ల మీద పచ్చని మొక్కలతో కళకళలాడాల్సిన కుండీలు ఇలా ముళ్లతుప్పల్లో పడి ఉన్నాయి. మంగళంలోని చెన్నాయగుంట సమీపంలో వందలాది కుండీలు వ్యర్థాల్లా పడి ఉన్నాయి. జగన్ ప్రభుత్వంలో వీటిని కొన్నారు. వైసీపీ రంగులేసి రోడ్ల పక్కన పెట్టారు. అప్పటి కుండీల్లో బహుశా దాదాపు 500 దాకా ఇలా ఉన్నాయి. వీటిని వినియోగంలోకి తీసుకువచ్చే ఆలోచన చేయాల్సి ఉంది.

- తిరుపతి అర్బన్, ఆంధ్రజ్యోతి

పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

డిస్కం సీఎండీ కె.సంతోషరావు



పూలేకు నివాళులర్పిస్తున్న సీఎండీ సంతోషరావు

తిరుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): జ్యోతిరావు పూలే ఆశయాల సాదన కోసం కృషి చేయాలని సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోషరావు పిలుపునిచ్చారు. శుక్రవారం సదరన్ డిస్కం కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. సీఎండీ మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితమే సమాజంలో అసమానతలను గుర్తించి సమానత్వం కోసం పోరాటం చేసిన వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వై.లక్ష్మీనరసయ్య, పఠాన్ అయూబ్ ఖాన్, సీజీఎంలు జె.రమణాదేవి, జానకిరామ్, ఆర్.పద్మ, ఎస్.శోభావాలంటీన, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్ నాయుడు, జీఎంలు ఎం.కృష్ణారెడ్డి, పి.మురళి, రామచంద్రరావు, శ్రీకాంత్, సురేంద్రరావు, నరేంద్రనాథ్, బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకుడు ఎల్.చలపతి పాల్గొన్నారు.

సెంట్రలైజ్డ్ ఆర్వో సిస్టమ్ ప్రారంభం

సదరన్ డిస్కంలో శుక్రవారం సెంట్రలైజ్డ్ ఆర్వో సిస్టమ్‌ను సంస్థ సీఎండీ కె.సంతోషరావు ప్రారంభించారు. కార్యాలయ ఉద్యోగులకు, సందర్శకుల దాహార్తి తీర్చడానికి రూ.10లక్షల వ్యయంతో ఈ వసతి కల్పించామని తెలిపారు.



తిరుపతి బాలాజీకాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న జేసీ శుభం బన్సల్

పూలేకు టీడీపీ నేతల నివాళి



తిరుపతి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ నేతలు జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు పనబాక లక్ష్మి, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ఆర్సీ మునికృష్ణ, ముద్ర నారాయణ, కార్పొరేటర్లు ఎస్కే బాబు, నరిసింహాచారి, అన్నా అనిత, నరేంద్ర, టీడీపీ నాయకులు కంకణాల రజనీకాంత్ నాయుడు, కృష్ణ యాదవ్, కొట్టే హేమంత్ రాయల్, జలపోతు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ వర్సిటీలో..

తిరుపతి రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో పూలే చిత్రపటానికి పుష్పాంజలితో ఘన నివాళి అర్పించారు. వక్తృత్వ పోటీలలో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. వీసీ ప్రొఫెసర్ జేవీరమణ, రిజిస్ట్రార్ డాక్టర్ రవికుమార్, వెటర్నరీ డీన్ ప్రొఫెసర్ కె.వీరబ్రహ్మయ్య పాల్గొన్నారు.

అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో..

తిరుపతి అర్బన్ : అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీకాలనీలోని జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో గోపాల్, భాస్కర్‌యాదవ్, చైతుయాదవ్, శ్రీకాంత్, రాము పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో.. : జనసేన నగరాధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో బాలాజీకాలనీలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

స్విమ్స్‌లో..

తిరుపతి(వైద్యం) : స్విమ్స్‌లో డైరెక్టర్ ఆర్వీకుమార్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఎస్వీ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, ఈఎస్ఐ ఆస్పత్రిలో ఎంఎస్ శ్యాంబాబు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

బాలాజీకాలనీ సర్కిల్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కాంగ్రెస్ సీనియర్ నేత యార్లపల్లి గోపి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి మాగంటి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

తిరుపతి(ఉపాధ్యాయనగర్) : బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి తదితరు లు బాలాజీకాలనీలోని పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పూలే వేషధారణతో కేక్ కట్ చేశారు.

ముందు తరాలకు ఆదర్శం

తిరుపతి(కల్చరల్) : మహాత్మ జ్యోతిబా పూలే ముందు తరాలకు ఆదర్శనీయమని టీటీడీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ అన్నారు. తిరుపతిలోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పవన్, ముని వెంకటేశులు, ఉమా, ఈశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PUTTUR
IP.No. 8/2025

Between
B.Ranemma ... Petitioner
and
1) K.Lavanya; 2) K.Jyothi;
3) K.Munirathnam Naidu;
4) K.Jayamma, 5) K.Bharathi;
6) R.Sumathi; 7) E.Nagamma;
8) A.Kanthamma 9)K.Suseelamma
10) K.Jeeva; 11) R.Vijaya;
12) P.Devi ... Respondents

Insolvency Notice to R1 to R12

The petitioner by name B. Ranemma filed Insolvency petition against the R1 to R12 before the Civil Judge [Senior Division] and the same was numbered in IP No.8/2025 and its hearing date: 17-6-2025 this is for kind information.

V.KRISHNA REDDY,
Advocate, Tirupati

గోవుల మృతిపై రాజకీయాలా..?

● టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలసుబ్రహ్మణ్యం



మాట్లాడుతున్న కోడూరు బాలసుబ్రహ్మణ్యం

తిరుపతి (ఉపాధ్యాయనగర్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పవిత్రమైన తిరుపతి నగరానికి భూమన కరుణాకరరెడ్డి అరిష్టంలా దాపురించారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం విమర్శించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్వీ గోశాలలో 100కు పైగా ఆవులు మృతిచెందాయంటూ రాజకీయం చేయడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మనుషులకే రక్షణ లేకుండా పోయిందంటూ దళిత డాక్టర్‌ను చంపిన ఉదంతాన్ని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో ఆవులు చనిపోలేదా అని ప్రశ్నించారు. 2022-23 సంవత్సరంలో ఎస్వీ గోశాలలో 90 పైగా ఆవులు చనిపోయిన విషయాన్ని మరిచారా అని నిలదీశారు. రిలయన్స్ సంస్థ గోవుల కొనుగోలుకు రూ.1.30 కోట్లు ఇస్తే కేవలం 30 ఆవులు కొన్నారని, అందులో కొన్నింటిని కర్నూలులో దింపలేదా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో గోశాలలో వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. దర్శిని అనే సంస్థ ద్వారా గోవులను అడ్డం పెట్టుకుని అగర్బత్తీలు, సోపులను అమ్ముకున్నారని వెల్లడించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్నే కల్తీ చేసిన వ్యక్తులు ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు. తప్పు చేసిన వారిని వేంకటేశ్వర స్వామి వదిలిపెట్టరని అన్నారు. ఎస్వీ గోశాల విషయంలో వాస్తవాలను చర్చించేందుకు ముందుకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మధుబాబు, రామచంద్రారెడ్డి, నందకుమార్, ఉమాపతి, ఖాజా పాల్గొన్నారు.

గోవుల మృతిపై విచారణ జరపాలి : సీపీఎం

తిరుపతి(ఆటోనగర్): ఎస్వీ గోశాలలో గోవులు మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం నాయకులు కందారపు మురళి, వి.నాగరాజు వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. అనారోగ్యంతో ఉన్న గోవులను గుర్తించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారో నిగ్గుతేల్చాలని కోరారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



రామచంద్ర పుష్కరిణిలో తెప్పోత్సవం

తెప్పపై సీతారామలక్ష్మణుల కనువిందు



తెప్పపై సీతారామలక్ష్మణులు

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): కోదండరామస్వామి తెప్పోత్సవాలు రామచంద్ర పుష్కరిణిలో శుక్రవారం రెండో రోజూ వైభవంగా సాగాయి. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు సీతాలక్ష్మణ సమేత రామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఉత్సవర్లకు సేవాకాలం, శాత్తుమొర, ఆస్థానం చేపట్టారు. సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తులను రామచంద్ర పుష్కరిణికి వేంచేపు చేశారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై సీతారామ లక్ష్మణులు ఆసీనులై ఏడు చుట్లు తిరిగి భక్తులను కనువిందు చేశారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

రైల్వే బైపాస్ రైలు మార్గం పనులు వేగవంతం

తినుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే బైపాస్ మార్గం పనులకు ఆటంకాలు తొలగిపోవడంతో వేగం పెరిగింది. రేణిగుంట రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైళ్ల రాకపోకల్లో ఆలస్యం జరుగుతోందన్న కారణంగా చెన్నై-తిరుపతి మధ్య బైపాస్ రైలు మార్గం ఏర్పాటుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిర్ణయించిన విషయం విదితమే. రెండేళ్ల క్రితం ప్రారంభమైన పనులకు రెవెన్యూ సమస్యలు అడ్డంకిగా మారాయి. ఇటీవల వాటిని పరిష్కరించడంతో అధికారులు పనుల్లో వేగం పెంచారు. మార్గానికి అడ్డుగా ఉన్న ఇసుక వంకలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. వాతావరణం అనుకూలిస్తే త్వరగానే పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధం



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న యాదగిరి

తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): అణగారిని వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని హైదరాబాద్ ఇన్‌కం ట్యాక్స్ అదనపు కమిషనర్ యాదగిరి అన్నారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వర్ణ వ్యవస్థతో కునారిల్లుతున్న సమాజానికి పూలే సంస్కారం నేర్పారని కొనియాడారు. గుంటూరుకు చెందిన సౌత్ సెంట్రల్ ఓబీసీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం వివిధ విభాగాల్లో విశిష్ట సేవలందించిన 45 మంది బీసీ ఉద్యోగులను సన్మానించారు.





రఘురామకృష్ణరాజు, గురజాల జగన్మోహన్



ద్వారక తిరుమలరావు



రాణీ కుముదిని, నీలం సాహ్ని




జస్టిస్ సంతోష్‌రెడ్డి

శ్రీవారి సేవలో ప్రముఖులు

ఏపీ శాసనసభ డిప్యూటీస్పీకర్ రఘురామకృష్ణ రాజు శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా అభిషేక సేవలో పాల్గొని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంతోష్‌రెడ్డి ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఇంకా ఏపీ, తెలంగాణ ఎలక్షన్ కమిషనర్లు నీలం సాహ్నీ, రాణీ కుముదిని, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆర్టీసీ ఎండీ ద్వారకతిరుమలరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, తెలంగాణ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి కూడా శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

సర్వదర్శనానికి 12 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 22 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులూ, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 5 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులూ వేచి ఉన్నారు.

బుధవారం హుండీ ఆదాయం : రూ.3.94 కోట్లు

గురువారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు : 57,462

తలనీలాలు సమర్పించినవారు : 22,998



షాపులో పల్లింటి చంద్రశేఖర్

ఆత్మవిశ్వాసమే పెట్టుబడిగా..

వైకల్యాన్ని కాదని స్వావలంబన

మరో ముగ్గురు మహిళలకూ ఉపాధి

పుత్తూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): వైకల్యానికి కుంగిపోలేదు. ఆత్మన్యూనతతో వెనుకంజ వేయలేదు. చేయూత కోసం ఎదురుచూడలేదు. ఆత్మవిశ్వాసాన్ని కూడకట్టుకున్నాడు. అదే పెట్టుబడిగా ముందడుగు వేశాడు. మరో ముగ్గురికి ఉపాధి చూపే స్థాయికి ఎదిగాడు. స్వయంకృషికి చిరునామాగా నిలిచాడు. అతడే పుత్తూరుకు చెందిన పల్లింటి చంద్రశేఖర్. పుట్టుకతోనే పోలియోబారిన పడ్డాడు. రెండు కాళ్లూ సరిగా పనిచేయవు.అడుగులు వేయడం కష్టమైనా చిన్నప్పుడు స్కూలుకు వెళ్లేవాడు. పరిస్థితుల ప్రభావంతో ప్రాథమిక విద్యతో ఆపేయాల్సి వచ్చింది. తండ్రికి కొద్దిపాటి వ్యవసాయముంది. అతనికి చేదోడువాదోడుగా నిలిచాడు. వయసు మీరుతున్న తండ్రికి భారం కాకూడదని భావించాడు. స్వయం ఉపాధితో స్వావలంబన సాధించాలని సంకల్పించాడు. ఈక్రమంలో కొన్నాళ్ల క్రితం ఇడ్లీ పిండి మిషన్‌ను ప్రారంభించాడు. తల్లిదండ్రులు తోడుగా నిలిచారు. తర్వాత మరో అడుగేసి గోధుమలు, రాగులు, బియ్యం, మిరపకాయల పిండి మిషన్లతో వ్యాపారాన్ని విస్తరించాడు. పదుగురి ఆరోగ్యానికీ మేలు చేయాలని వేరుశనగ, నువ్వుల మర గానుగలను, నూనె ఫిల్టర్లను ప్రారంభించాడు. స్వచ్ఛమైన గానుగ నూనెలూ, కల్తీ లేని పిండిలు దొరికే ప్రాంతంగా పుత్తూరులో చంద్రశేఖర్ ప్రజల విశ్వాసాన్ని పొందగలిగాడు. ముఖ్యంగా గానుగ నూనెను జనం ఆదరించారు. అంతేకాదు గోధుమ, రాగి, శనగ, జొన్న, సజ్జ, ధనియాలు, మిరప, పసుపులాంటివీ విక్రయిస్తున్నాడు. ఇటీవల తండ్రి చనిపోయాడు. వృద్ధురాలైన తల్లిని పోషిస్తున్నాడు. ఇప్పుడు ఇతడితో పాటు మరో ముగ్గురు మహిళలు పనిచేస్తున్నారు. సమయపాలన, క్రమశిక్షణలను పాటించే అరవయ్యేళ్ల చంద్రశేఖర్ తన కాళ్లమీద తాను నిలబడి మరోముగ్గురికి ఉపాధినిస్తున్న తీరు స్ఫూర్తిదాయకమనడం నిస్సందేహం.

మహిళా విద్యకోసం జ్యోతిరావు పూలే కృషి



కలెక్టరేట్‌లో లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న జేసీ శుభం బన్సల్

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మహిళల విద్య కోసం జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని జేసీ శుభం బన్సల్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బాలాజీకాలనీలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీ మాట్లాడుతూ స్త్రీలకు విద్య అవసరాన్ని గుర్తించి ఆ దిశగా జ్యోతిరావు పూలే కృషి చేశారన్నారు. సామాజిక సంస్కరణలకు నాంది పలికారన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ సదాశివం మాట్లాడుతూ జ్యోతిరావ్‌పూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. అనంతరం వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు రూ.14.31కోట్ల రుణాల మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నరసింహులు, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేంద్రకుమార్‌రెడ్డి, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు మదనమోహన్, చంద్రన్న, చెన్నారెడ్డి పాల్గొన్నారు.



తుంబుర తీర్థానికి వెళ్లే దారిలో సేద తీరుతున్న భక్తులు

తుంబుర తీర్థానికి తరలిన భక్తులు

తిరుమల, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): తిరుమల తుంబురతీర్థానికి శుక్రవారం భక్తులు తరలివెళ్లారు. ఏటా శ్రీవారి ఆలయానికి ఏడున్నర మైళ్ల దూరం వెలసిన తుంబురతీర్థ ముక్కోటిని నిర్వహించడం ఆనవాయితీ. నిజానికి శనివారం తుంబుర తీర్థ ముక్కోటి అయినప్పటికీ, ఆ ఘడియలు ముందుగా ప్రారంభం కావడంతో శుక్రవారం కూడా భక్తులను తీర్థానికి అనుమతించారు. తిరుపతి, తిరుమల స్థానికులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులూ తీర్థానికి వెళ్లి స్నానాలు ఆచరించి, తుంబురనాథుడికి పూజలు నిర్వహించారు. భక్తుల కోసం పాపవినాశనం వద్ద అన్నప్రసాదాలు, తాగునీరు, భద్రతను టీటీడీ ఏర్పాటు చేసింది. శనివారం ఉదయం 5 నుంచి 10 గంటల వరకు భక్తులను తీర్థానికి అనుమతించనున్నారు.

నేడు సీపీటీ పరీక్షలు

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో శనివారం నుంచి జరగనున్న ఏపీపీఎస్సీ కంప్యూటర్ - కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్టు(సీపీటీ)కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఆర్వో నరసింహులు తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన అధికారులతో సమీక్షించారు. పుత్తూరులోని వెంకటేశ పెరుమాల్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో శని, ఆదివారాలు రెండు సెషన్లలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. 600 మంది హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసరావు, రామాజీ పాల్గొన్నారు.

కడప మార్గం మూసివేత

● భాకరాపేట వైపు వాహనాల దారి మళ్లింపు



కొత్త చెక్‌పోస్ట్ కూడలిలో బ్యారికేడ్లు పెట్టిన పోలీసులు

రేణిగుంట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణ మహోత్సవం నేపథ్యంలో రేణిగుంట, కరకంబాడి నుంచి కడప వైపు వెళ్లే రోడ్డు మార్గాన్ని శుక్రవారం సాయంత్రం పోలీసులు మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. ఒంటిమిట్ట ఆలయం ప్రధాన రహదారి పక్కనే ఉండటం.. సీఎం చంద్రబాబు హాజరవుతుండటం.. అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు ఇబ్బంది లేకుండా ఎస్పీ హర్షవర్థనరాజు ఆదేశాల మేరకు భారీ వాహనాలను ఆపేశారు. రేణిగుంట కొత్త చెక్ పోస్ట్, కరకంబాడి కట్ట పుట్టాలమ్మ ఆలయ సమీపంలో రేణిగుంట, గాజులమండ్యం, తిరుపతి ట్రాఫిక్ పోలీసులు రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసి భారీ వాహనాలను భాకరాపేట వైపు దారి మళ్లించారు. శనివారం ఉదయం 9 గంటలకు కడప మార్గాన్ని తెరవనున్నారు.

20లోగా టీడీఆర్ బాండ్లు గిఫ్ట్ డీడ్ దశకు రావాలి



అధికారులతో మాట్లాడుతున్న కమిషనరు మౌర్య

తిరుపతి, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): అన్ని టీడీఆర్ బాండ్లు ఈ నెల 20వ తేదీ లోపు గిఫ్ట్ డీడ్ దశకు రావాలని, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. టీడీఆర్ బాండ్ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, నమోదు తదితర అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. టీడీఆర్ బాండ్ల మేళాను శుక్రవారం సాయంత్రం ఆమె పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఆన్‌లైన్ అయ్యాయి? ఎవరెవరి దరఖాస్తులు ఏ దశలో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియ ఆలస్యమవుతోందన్నారు. ఆయా మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించిన అధికారులు ప్రజలకు ఫోను చేసి వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. సెలవు రోజుల్లోనూ ఆన్‌లైన్ చేయించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ. మహాపాత్ర, ఏసీపీలు బాలాజి, మూర్తి, టీపీబీవోలు, రోడ్డు ఇంచార్జులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

హలో.. జంప్ చేస్తా



తిరుపతి నగరం లీలామహల్ కూడలిలోని గరుడ వారధి తొలి అంతస్తు సైడ్‌వాల్‌పై శుక్రవారం మధ్యాహ్నం ఓ వ్యక్తి కూర్చొని జంప్ చేస్తానంటూ హల్‌చల్ చేశాడు. వద్దంటూ జనం కేకలు వేశారు. పోలీసులకు సమాచారమిచ్చారు. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. మతిస్థిమితం లేని వ్యక్తిగా గుర్తించారు.

- తిరుపతి అర్బన్, ఆంధ్రజ్యోతి

కల్యాణం.. వైభోగం



యజ్ఞోపవీత ధారణ

స్వర్ణకిరీటం

రఘువంశ రామయ్య.. సుగుణాల సీతమ్మ
వరమాలకై వేచె సమయాన..
శివధనువు విరిచాకె.. వధువు మది గెలిచాకె
మోగింది కల్యాణ శుభవేళ..
కల్యాణం.. వైభోగం.. శ్రీరామచంద్రుని కల్యాణం...

అన్నట్లుగా ఏకశిలానగరం పులకరించింది. శ్రీరామ నామస్మరణతో ఒంటిమిట్ట మార్మోగింది. ఆంధ్రా భద్రాద్రి, దక్షిణాది అయోధ్యగా పేరొందిన ఏకశిలానగిరి ఒంటిమిట్ట కోదండరామాలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం నిండు వెన్నెలలో సీతారాముల కల్యాణాన్ని టీటీడీ ఆధ్వర్యంలో నభూతో నభవిష్యతి అన్న రీతిలో నిర్వహించారు. ముందుగా రామయ్యకు యజ్ఞోపవీతం, సీతమ్మకు స్వర్ణ కిరీటం కానుకగా అందించారు. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు అందించారు. స్వామివారి కల్యాణాన్ని చూసేందుకు భక్తులు విశేషంగా తరలి రావడంతో ఒంటిమిట్ట జనసంద్రంగా మారింది.



కళాకారుల నృత్యం





పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు



ఆలయ శిల్పకళను పరిశీలిస్తున్న సీఎం



ఎదుర్కోలు దృశ్యం



సీతారాముల కల్యాణం తిలకిస్తున్న చంద్రబాబు దంపతులు

స్విమ్స్‌లో మూతపడ్డ 'జనఔషధి'

● రాయితీతో మందుల దొరక్క రోగుల అవస్థలు



తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): 'ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రం' పేరిట గతంలో స్విమ్స్‌లోని ఓపీ విభాగం లోపల ఏర్పాటు చేసిన జనరిక్ మందుల దుకాణం వారం కిందట మూతపడింది. గడువులోగా పునరుద్ధరణకు చర్యలు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ దుకాణంలో 50-70 శాతం రాయితీతో జనరిక్ మందులను ఇస్తారు. వాటిని ఎలా వాడాలి? వాటి ఉపయోగాల గురించి చెప్పేందుకు ప్రత్యేకంగా ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. బయట మార్కెట్ ధరల కంటే అతి తక్కువ ధరల్లో మందులు లభ్యమవుతుండటంతో దూర ప్రాంతాల రోగులు నెలకు సరిపడా మందులను కొనుగోలు చేసి వెళ్లేవారు. ఈ దుకాణంలో రోజుకు రెండు వేల మందికిపైగా రోగులు మందులు కొనేవారు. రోజుకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు విక్రయాలు జరిగేవి. గతంలో స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్లో స్విమ్స్‌లోని జనరిక్ మందుల దుకాణం గురించి ప్రశంసించారు కూడా. ఈ దుకాణం గడువు ముగిసిందంటూ వారం కిందట మూత పడింది. దీంతో రాయితీ మందులు దొరక్క రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గడువు ముగియకముందే కొనసాగింపు ప్రక్రియ చేపట్టి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రం పేరుతో జనరిక్ మందుల దుకాణాలు కొనసాగుతున్నా కేవలం స్విమ్స్‌లోనే మూతపడింది.

సంస్కృత భాష సంరక్షణకు కృషి

తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సంస్కృత భాష సంరక్షణకు, సనాతన ధర్మ పరిరక్షణకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విశేష కృషి చేస్తోందని కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గురుకుల విశ్వనాథ ధ్యాన మందిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా శివ లింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ గురుకుల పద్ధతిలో అధ్యయన-అధ్యాపనం, శాస్త్ర పరిరక్షణకు ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. వైవిధ్యమైన పాఠ్యాంశాలను విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థులకు అందించడం శుభపరిణామమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి, అకడమిక్ డీన్ రజనీకాంత్ శుక్లా, రిజిస్ట్రార్ కె.వెంకట నారాయణరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న కంచి కామకోటి పీఠాధిపతి

పుత్తూరు వార్తలు

రైల్వే క్రాస్‌ల వద్ద బ్రిడ్జిలు నిర్మించాలి

● ఎమ్మెల్యే భానుప్రకాష్



ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): నగరి నియోజకవర్గంలో రైల్వే క్రాస్‌లు ఉన్న ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిల నిర్మాణాలను చేపట్టాలని ఎమ్మెల్యే గాలిభానుప్రకాష్ అన్నారు. శుక్రవారం రైల్వే, ఆర్‌అండ్‌బీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. పుత్తూరు ఆర్‌డీ ఎం రైల్వే క్రాస్ వద్ద ఓవర్ బ్రిడ్జి, మరాఠి గేట్ వద్ద అండర్ బ్రిడ్జి, వడమాలపేట మండలం పూడి క్రాస్ వద్ద ఓవర్ బ్రిడ్జి, నగరి మున్సిపల్ పరిధిలోని ఏకాంబర కుప్పం రైల్వే లైన్ క్రాస్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతే కాకుండా పర్యాటకంగా అభివృద్ధికి రైల్వే క్రాస్‌లు ఆటంకంగా మారుతున్నాయన్నారు. అండర్, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంలో ఆవశ్యకతను అధికారులకు విశదీకరించారు. రైల్వే ఉన్నతాధికారులు చొరవ తీసుకుని త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్‌అండ్‌బి శాఖ కూడా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఆర్‌అండ్‌బి తిరుపతి ఈఈ మధుసూదన్, చిత్తూరు ఈఈ శ్రీనివాసులు, పుత్తూరు డీఈ అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖరరాజుకు ఉత్తమ శల్యవైద్య అవార్డు



చంద్రశేఖరరాజుకు ఉత్తమ శల్య వైద్య అవార్డు అందజేస్తున్న భూపతి నాయుడు, కామాక్షమ్మ

పుత్తూరు/పుత్తూరుటౌన్, ఏప్రిల్ 11(ఆంధ్ర జ్యోతి): సాంప్రదాయక వైద్యంలో అత్యుత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ శల్య వైద్యుడుగా పుత్తూరుకు చెందిన శల్య వైద్యులు చంద్రశేఖర రాజు అవార్డును అందుకున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు సాంప్రదాయక వైద్య విధానంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈసందర్భంగా సాంప్రదాయక వైద్యంపై 40మంది వైద్యులు నివేదికలను సమర్పించారు. ఇందులో చంద్రశేఖరరాజు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆయనకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ప్రొఫెసర్ కామాక్షమ్మలు అవార్డును బహూకరించారు.

సచివాలయ క్లస్టర్ల విభజన ప్రక్రియ పూర్తి

వడమాలపేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): సచివాలయం సేవలు ప్రజలకు మరింతగా మెరుగ్గా అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వడమాలపేట మండలంలో 12 సచివాలయాలున్నాయి. సచివాలయాల క్లస్టర్ల విభజనలో భాగంగా మండలంలో ఆరు సచివాలయాల ప్రతిపాదనను ఎంపీడీవో శేషగిరిరావు జిల్లా అధికారులకు పంపారు. హేతుబద్ధీకరణలో భాగంగా వడమాలపేట, ఎస్వీపురం సచివాలయాలను ఒకటిగా, అలాగే ఏఎం పురం, ఎస్‌బీఆర్ పురం, పూడి, పత్తిపుత్తూరు, వడమాల-తిరుమణ్యం, పాదిరేడు-టీసీ అగ్రహారం, అప్పలాయగుంట-బాలినాయుడు కండ్రిగ సచివాలయాలను విలీనంగా జిల్లా అధికారులకు ప్రతిపాదించారు. కాగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సచివాలయాల విభజన ప్రక్రియపై సమగ్రంగా క్రోడీకరించి ప్రజల విజ్ఞప్తుల మేరకు మార్పులు చేసే అవకాశం ఉంది.

మూడు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో నేడు పవర్ కట్

పుత్తూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పుత్తూరు రూరల్ పరిధిలోని పైడిపల్లి, దిగువ పుత్తూరు, పరమేశ్వరమంగళం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో 12వ తేదీ శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని రూరల్ ఏఈ రవికుమార్ తెలిపారు. ఈ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు చేపడుతున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎన్‌ఎంయూ కార్మికుల ధర్నా



ఆర్టీసీ డిపో ఎదుట ఎన్‌ఎంయూ కార్మికుల ధర్నా

పుత్తూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోరుతూ పుత్తూరు ఆర్టీసీ బస్ డిపో ముందు శుక్రవారం మజ్దూర్ యూనియన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ మాట్లాడుతూ అక్రమ సస్పెన్షన్లు, రిమూవల్స్‌ను ఆపాలని, ఉద్యోగుల భద్రతా సర్క్యులర్‌ను అమలు చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు సుందరం, కార్యదర్శి శివకుమార్, రమేష్‌బాబు, రాయులు, వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగాన్ని నివారించాలి

పుత్తూరు టౌన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): రైతులకు మెరుగైన వ్యవసాయ యాజమాన్యంపై మండల పరిధిలోని తొరూరులో ఇండి గ్యాప్ పొలం బడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఏడీఏ రమేష్‌రాజు, మండల వ్యవసాయాధికారి కోదండయ్య రైతు పొలాల్లో పంటను పరిశీలించారు. అధిక రసాయన ఎరువుల వినియోగం నివారించాలని, విత్తన ధ్రువీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతుల నుంచి విత్తన నమూనాలు సేకరించి, వాటిని పురుగు మందుల అవశేషాల కోసం బెంగలూరు ల్యాబ్‌కు పంపారు. వీఏఏలు మోహన్, శ్రీవల్లి, విష్ణుప్రియ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



పుత్తూరు టౌన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పుత్తూరు పట్టణంలోని గేటు పుత్తూరు, గేటు వీధిలో ఉన్న పట్టాభిరామర్ ఆలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యపూజా కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి సీతారాములను ఊరేగించగా, భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పన్ను చెల్లింపుదారులకు 50 శాతం వడ్డీ రాయితీ

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పుత్తూరు మున్సిపల్ పరిధిలో 2024-25 ఏడాది పన్ను చెల్లింపుదారులు 50 శాతం వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ మంజునాథ్ గౌడ్ పేర్కొన్నారు. గత నెల వరకే ఉన్న ఈ అవకాశాన్ని ఈ నెలాఖరు వరకు పొడిగించారని తెలిపారు. 2025-26 ఏడాది పన్ను మొత్తం చెల్లింపుదారులకు 5 శాతం పన్నులో మినహాయింపు ఉంటుందన్నారు. ఈ అవకాశం ఈ నెలాఖరు వరకు ఉంటుందని వివరించారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట మండల పరిధిలోని అట్టకానితిప్ప, మంగానెల్లూరు, డేగవారికండ్రిగ, మన్నారుపోలూరు సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈలు మోహిని, పూర్ణిమ తెలిపారు. అదే విధంగా సూళ్లూరుపేట పట్టణంలోని మన్నేముత్తేరి సబ్‌స్టేషన్ పరిధిలోని షార్ ఉద్యోగుల కాలనీ డీఆర్‌డీఎల్, డీవోఎస్ కాలనీలు, కసారెడ్డిపాలెం, డేగలపాలెం, చెంగాళమ్మ సబ్ స్టేషన్ పరిధిలోని బజారు వీధులు, జీఎన్‌టీ రోడ్డు సాయినగర్, పరమేశ్వరినగర్‌లో కూడా విద్యుత్ సరఫరాకు ఉండదని, నియోగదారులు సహకరించాలని కోరారు.

దొరవారిసత్రం: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా దొరవారిసత్రం మండలంలో శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ జగదీష్ తెలిపారు.

తడ: మండలంలోని సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ మురళి తెలిపారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

పెళ్లకూరు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావులపాడులో టీడీపీ కార్యకర్తలకు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కేవీ నాయుడు సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు.

చెలరేగిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు

పట్టించుకోని అధికారులు ● విద్యుత్ సరఫరా అందక రైతుల అవస్థలు



చిల్లకూరు సమీపంలోని జగనన్న కాలనీలో గురువారం రాత్రి దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు

గూడూరు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): గూడూరు, చిల్లకూరు మండలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు చెలరేగిపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసం చేసి అందులోని రాగి వైరు, విద్యుత్ తీగలను అపహరించుకుని వెళుతున్నారు. రోజురోజుకూ చోరీలు పెరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. గత ఆరు నెలలుగా గూడూరు, చిల్లకూరు మండలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు అధికమయ్యాయి. ఇటీవల గూడూరు మండలంలోని విందూరు, నెర్నూరు, చెన్నూరు సమీపంలోని కటాలమ్మ గుడి ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, అందులోని విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. తాజాగా గురువారం రాత్రి చిల్లకూరు సమీపంలో తీపనూరుకు వెళ్లే మార్గంలో జగనన్న కాలనీ వద్ద ఉన్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి వైరు అపహరించుకుని వెళ్లారు. గత ఆరు నెలలుగా ఏదో ఒక చోట తరచూ ఇదే తరహాలో చోరీలు జరుగుతున్నా వీటిని నియంత్రించేందుకు అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలను సాగు చేసుకునేందుకు రైతులు అహర్నిశలు శ్రమిస్తుంటే ట్రాన్స్‌ఫార్మర్ల చోరీతో విద్యుత్ సరఫరా ఆగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు చెప్పినా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వాపోతున్నారు. ఇకనైనా స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

దుస్థితిలో సంపద తయారీ కేంద్రాలు



పైకప్పు శిథిలమైపోవడంతో పిల్లర్లు మాత్రమే ఉన్న ఓజిలిలోని సంపద తయారీ కేంద్రం

ఓజిలి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలో చెత్త నుంచి సంపద తయారీ కోసం ఏర్పాటైన కేంద్రాలు దుస్థితిలో ఉన్నాయి. స్థానిక సంస్థల నిర్వహణ వైఫల్యం, గత ప్రభుత్వ ఉదాసీనతతో కోట్లాది రూపాయల నిధులు బూడిదలో పోసిన పన్నీరులా మారింది. ఓజిలిలో రూ.3.5 లక్షలతో నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రం పూర్తిగా రూపుకోల్పోయింది. తాటాకు షెడ్డుగా నిర్మించిన ఈ కేంద్రం నేడు శిథిలమైపోయి పిల్లర్లు మిగిలాయి. గత టీడీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థలు ఆర్థికంగా స్వయం సంవృద్ధి సాధించేందుకు చెత్త నుంచి సంపద తయారీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఓజిలి మండలంలోని 26 పంచాయతీల్లోని 17 పంచాయతీల్లో చెత్తనుంచి సంపద కేంద్రాల నిర్మాణం పూర్తి చేశారు. మరో 7 పంచాయతీల్లో వివిధ దశల్లో ఆగిపోయాయి. తిరుమలపూడి, గ్రద్దగుంట పంచాయతీల్లో నిర్మాణమే చేట్టలేదు. గత వైసీపీ ప్రభుత్వం సంపద తయారీ కేంద్రాలను పట్టించుకోలేదు. గ్రామాల్లో చెత్త సేకరణ కోసం నియమించిన గ్రీన్ అంబాసిడర్లను సైతం నిర్లక్ష్యం చేసింది. అసలు పంచాయతీలకు నిధులే ఇవ్వకపోవడంతో ఎంతో ఉన్నతాశయంతో ప్రారంభమైన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యుద్ధప్రాతిపదికన చెత్త సంపద కేంద్రాలను పునరుద్ధరిస్తున్నారు. అయితే ఓజిలి మండలంలో మాత్రం ఆదిశగా ప్రయత్నాలు చేయడంలేదు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి

కోట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పలు విభాగాల్లో ప్రతిభా పాటవాలు చూపిన విద్యార్థులను డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి మెమెంటోలతో, శాలువాలతో శుక్రవారం సత్కరించారు. ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన టెక్నోఫెస్ట్ సదస్సులో కోడింగ్, డీబంగింగ్‌లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులతో పాటు రాజంపేటలోని అన్నమాచార్య యూనివర్సిటీలో నిర్వహించిన ఏ టుడే జాతీయస్థాయి టెక్నోఫెస్ట్‌లో బహుమతి సాధించిన విద్యార్థులను డైరెక్టర్‌తో పాటు ఆయా విభాగాల అధ్యాపకులు అభినందించారు.

ఇసుక రీచ్‌లో తనిఖీలు



ఇసుక రీచ్‌ను తనిఖీ చేస్తున్న మైనింగ్ అధికారులు

కోట, ఏప్రిల్ 11: (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూడలి స్వర్ణముఖి నదిలో ఉన్న ఇసుక రీచ్‌ను మైనింగ్ ఏడీ శ్రీనివాసరావు, సహాయ జియాలజిస్టు సుబ్బరాయుడు సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. రీచ్‌లో తవ్వకాలు, ఇసుక రవాణా, నిల్వలను పరిశీలించారు. అదేవిధంగా డంపింగ్ యార్డుకు తరలుతున్న ఇసుకను పరిశీలించి రీచ్ యాజమాన్యానికి సూచనలు, సలహాలు ఇచ్చారు.

నంది వాహనంపై సంగమేశ్వరుడు

కోట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూడలిలో వెలసిన కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారు నంది వాహనంపై ఊరేగారు. మేళతాళాల మధ్య సంగమేశ్వరుడు గూడలి పురవీధుల్లో ఊరేగుతుండగా భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు సంగమేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సం నిర్వహించారు.

చేబ్రోలు కిరణ్‌పై చర్యలు తీసుకోండి

సూళ్లూరుపేట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్ కుటుంబంపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సర్వేలన్నీ సకాలంలో పూర్తవ్వాలి

తడ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సూచించిన సర్వేలన్నీ సకాలంలో పూర్తవ్వాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న టీజీఆర్ఎస్, వర్క్‌ఫ్రమ్ హోం, హౌస్‌హోల్డ్, ఆధార్, నాన్‌రెసిడెన్సీ, ఈకేవైసీ వంటి సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు బాబు, గాబ్రియేల్, మస్తాన్, పద్మా, శ్రీనివాసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయ్‌కుమార్

రామాలయంలో శ్రీరామనవమి మహోత్సవాలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉభయదాతలు

నాయుడుపేట టౌన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురంలో వెలసిన లక్ష్మణ సమేత సీతారామాంజనేయ ఆలయంలో శ్రీరామనవమి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్వామివార్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పోట్లపూడి రాజేష్, రాజ్యలక్ష్మి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు గోపి, మునిమోహన్, సాయిరామ్ కిషోర్, జనార్ధన యాదవ్, అంకయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మారంగంలో మంచి అవకాశాలు



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మాల కొండయ్య, కళాశాల కార్యదర్శి శ్రీనివాసబాబా, ప్రిన్సిపాల్ పవన్

సూళ్లూరుపేట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఫార్మాఫెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చీరాల ఎమ్మెల్యే ముద్దులూరి మాల కొండయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫార్మారంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చలన్నారు. కళాశాల కార్యదర్శి శ్రీనివాస బాబా మాట్లాడుతూ ఫార్మాఫెస్ట్ అవశ్యకతను వివరించారు. కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ సాధించడంలో పాత్ర పోషించిన బృందాన్ని అభినం దించారు. విశ్వ విద్యాలయ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 27 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్, అకాడమిక్ అడ్వైజర్ పీవీ రమేష్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, ఏవో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

తాడిమేడులో పోషణ్ పక్వాడ

చిట్టమూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తాడిమేడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమ శుక్రవారం నిర్వహించారు. బిడ్డ పెరుగుదల, పర్యవేక్షణపై ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మీ నారాయణమ్మ వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కల్లూరు ఇంద్రజ, ఏఎన్‌ఎం సునీత, ఆశ వర్కర్ విజయమణి పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీరాముడి హనుమంతసేవ



హనుమంతవాహనంపై శ్రీరామచంద్రుడు

గూడూరు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోనేటిమిట్టలోని కోదండ రామాంజనేయస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి విశ్వక్సేనా ప్రార్థన, బలిహరణ, తిరిచ్చి ఉత్సవం, రామతారక హోమం జరిపారు. రాత్రికి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి హనుమంత వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయదాతలుగా నాగవెంకట శివకుమార్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

మొక్కుబడిగా మండల సమావేశం

హాజరుకాని అధికారులకు నోటీసులు



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి నిరంజన్‌కుమార్

కోట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కోట ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దాసరి అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా ఎంపీడీవో గోపి సభలో చర్చించాల్సిన విషయాలను ప్రస్తావించారు. అయితే కొన్నిశాఖల అధికారులు హజరు కాకపోవడం, వారి సహాయకులు సమాధానం చెప్పడంతో ఎంపీడీవో అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు హజరు కాలేదు. దీంతో ఎంపీడీవో కొన్నిశాఖల అధికారులను పిలిపించి వార్షిక ప్రణాళికలను వివరించారు. సమావేశానికి హజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ కోటయ్య, వైస్‌ఎంపీపీ వేమారెడ్డి సౌజన్యరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు ఆజ్మతుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ ఆంక్షలతో అభివృద్ధికి నోచుకోని రోడ్డు



కలుజుమిట్ట గిరిజన కాలనీ గ్రావెల్ రోడ్డు

దొరవారిసత్రం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): దొరవారిసత్రం మండలంలోని నేలపట్టు - కలుజుమిట్ట గిరిజన కాలనీ దారి అభివృద్ధికి అటవీశాఖ ఆంక్షలు అడ్డంకిగా మారాయి. నెల్లూరుపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డుకు లింకు రోడ్డుగా కలుజుమిట్ట గిరిజన కాలనీకి అడవి మార్గంలో దారి ఉంది. 1.5 కి.మీ మేర ఉన్న ఈ దారిని తారురోడ్డుగా మార్చేందుకు గతంలో పలు పర్యాయాలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే అటవీశాఖ అధికారుల అభ్యంతరాలతో పనులు చేపట్టలేదు. అంతేకాకుండా గ్రావెల్ రోడ్డు కావడంతో స్థానికంగా మట్టితీసి పోయడానికి అంగీకరించకపోవడంతో దారంతా గోతులమయంగా మారింది. కనీసం ఆటో వెళ్లడానికి కూడా ఇబ్బందిగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవతీసుకుని నేలపట్టు - కలుజుమిట్ట గిరిజన కాలనీ దారిని తారురోడ్డుగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

దొరవారిసత్రం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): దొరవారిసత్రం మండలం వేణుంబాకం క్రాస్ రోడ్డు ఎదురుగా జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ గాయపడ్డారు. దొరవారిసత్రం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఆయన నాయుడుపేట నుంచి మోటరు సైకిల్‌పై విధులకు వెళుతుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. సత్యనారాయణకు రక్తగాయాలవడంతో 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తీసుకెళ్లారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



కార్యక్రమంలో ఆదిశంకర కళాశాల సిబ్బంది

గూడూరు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆదిశంకర కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ప్రాజెక్టు మోడల్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతికత, సృజనాత్మక శక్తిని పెంపొందించి నూతన ఆవిష్కరణలు చేపట్టేలా ప్రోత్సహించేందుకు మోడల్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మేధాశక్తి, నూతన ఆలోచన విధానాలను పెంపొందించేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులు నందకుమార్, మస్తాన్‌వలి, కోఆర్డినేటర్ ఇమ్మానియేల్, ప్రొఫెసర్ ధనుంజయ, డాక్టర్ రాజయ్య, అమరేంద్ర, సురేష్, శ్రీనాథ్‌శర్మ, ఏవో రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

గూడూరు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణాకు ఆటో డ్రైవర్లు సహకారం అందించకూడదన్నారు. ప్రయాణికులతో మర్యాదపూర్వ కంగా ప్రవర్తించాలని సూచించారు. నిషేధిత వస్తువుల రవాణా గురించి ఏదైనా సమాచారం అందితే పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో రమణయ్య, మున్నా, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

రేపు కంటి వైద్య శిబిరం

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): సుశీల నేత్రాలయ ఆధ్వర్యంలో స్థానిక కుమ్మరిమిట్ట సాయిబాబ ఆశ్రమం వద్ద ఆదివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ సుధాకరరావు తెలిపారు. శిబిరానికి వచ్చేవారు ఈహెచ్‌ఎస్, ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు. వివరాలకు 9704466171, 9440738466 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ముక్కంటి సేవలో డిప్యూటీ స్పీకర్



ఆలయం వద్ద డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు దర్శించుకున్నారు. ఆయనకు ఈవో బాపిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, టీడీపీ నాయకుడు చెంచయ్య నాయుడు, ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆయన్ను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, బీజేపీ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అతివేగంగా బైక్ నడిపాడని ప్రశ్నించినందుకు..

యువకుడి వీరంగం

● ఇద్దరిపై ఇటుకరాయితో దాడి



బాధితుడు వెంకటేష్‌తో మాట్లాడుతున్న సీఐ తిమ్మయ్య

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): బైక్ అతివేగంగా నడుపుతూ చిన్నపాపను ఢీకొట్టబోయాడు. ఎందుకిలా దురుసుగా వాహనాన్ని నడుపుతున్నావంటూ ప్రశ్నించిన ఇద్దరు గిరిజనులపై ఓ యువకుడు దాడికి తెగబడ్డాడు. ఈ ఘటన శుక్రవారం తొట్టంబేడు మండలం విరూపాక్షిపురం ఎస్టీ కాలనీ వద్ద చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు ఎస్టీకాలనీకి చెందిన వెంకటేష్(35), అతడి మామ నాగయ్య(65) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. పొరుగు గ్రామాలకు చెందిన కొందరు యువకులు చుట్టుపక్కల పరిశ్రమల్లో పనిచేస్తుంటారు. వారంతా ద్విచక్ర వాహనాలను విరూపాక్షిపురం ఎస్టీకాలనీ వద్ద పార్కింగ్ చేసి అక్కడి నుంచి పరిశ్రమకు బస్సుల్లో రాకపోకలు సాగిస్తుంటారు. శుక్రవారం గిరిజనకాలనీలో ఇళ్ల మధ్య గుర్తు తెలియని ఒక యువకుడు అతివేగంగా బైక్‌ను నడిపే క్రమంలో ఓ చిన్నారి ప్రమాదానికి గురికాబోయింది. అంత ప్రమాదకరంగా వాహనం ఎందుకు నడుపుతున్నావంటూ వెంకటేష్, నాగయ్యలు ఆ యువకుడిని ప్రశ్నించగా, నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. గిరిజనులు గట్టిగా నిలదీయడంతో నాగయ్యపై మొదట యువకుడు చేతితో దాడి చేశాడు. వృద్ధుడు రోడ్డుపై పడటంతో ఒక పన్ను ఊడిపోయి రక్తస్రావమైంది. ఈ క్రమంలో యువకుడిని వెంకటేష్ మందలించడంతో మరింత ఆవేశానికి గురయ్యాడు. పక్కనే ఉన్న ఇటుకరాయితో వెంకటేష్ తలపై దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఇద్దరు క్షతగాత్రులు చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేరారు. సమాచారం తెలుసుకున్న సీఐ తిమ్మయ్య ఆస్పత్రికి చేరుకుని బాధితుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

తిరుచ్చిపై పద్మావతీ సమేత

శ్రీదేవి, భూదేవి, భోగశ్రీనివాసమూర్తి దివ్యదర్శనం



నారాయణవనం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసియున్న పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంగుణోత్తర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారంసాయంత్రం పద్మావతి అమ్మవారిని, శ్రీదేవి భూదేవి సమేత భోగశ్రీనివాసమూర్తి స్వామివారిని తిరుచ్చి వాహనంపై ఊరేగించారు. అనంతరం ఆలయంలో పద్మావతీ దేవి, భోగ శ్రీనివాసమూర్తి స్వామివారికి మాల మార్పిడి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని కర్పూర నీరాజనాలతో మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి భోగశ్రీనివాసమూర్తి, పద్మావతీ దేవి సన్నిధిలో ఏకాంతసేవ నిర్వహించారు. శనివారం ఉదయం స్వామివారికి, అమ్మవారి సన్నిధిలోనే సుప్రభాతసేవలు, నిత్యపూజా కైంకర్యాలు నిర్వహిస్తున్నట్లు ఆలయాధికారి నాగరాజు, ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్యులు తెలిపారు.

ఏపీ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్యలో

శ్రీకాళహస్తి వాసులకు చోటు



సింగరాజు బాలసుబ్రహ్మణ్యం - దర్భా లావణ్య - వల్లూరు రాజా వైదీశ్వరన్

శ్రీకాళహస్తి:, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్యలో శ్రీకాళహస్తికి చెందిన పలువురికి చోటు దక్కింది రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మ ఆదేశాల మేరకు పట్టణానికి చెందిన పాలూరి నరసింహమూర్తి రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, సింగరాజు బాలసుబ్రహ్మణ్యంను పురోహిత విభాగ రాష్ట్ర కార్యదర్శిగా, శ్రీకాళహస్తీశ్వరాలయ ఉద్యోగి దర్భా లావణ్యను రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా, ఆలయంలో సహాయ వంట మనిషిగా పనిచేస్తున్న వల్లూరు రాజా వైదీశ్వర్‌ను అర్చక విభాగ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు.

పరిశ్రమల వినియోగదారులు

విద్యుత్ సిబ్బందికి సహకరించాలి

● ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ సురేంద్ర నాయుడు

వరదయ్యపాళెం/సత్యవేడు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): శ్రీసిటీలోని పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి ఎస్ఈ సురేంద్ర నాయుడు అన్నారు. శ్రీసిటీలో శుక్రవారం హెచ్‌టీ ఇండస్ట్రియల్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ వినియోగం, సరఫరా, ఇతర సమస్యలపై పరిశ్రమల ప్రతినిధులతో చర్చించారు. పరిశ్రమ వర్గాల పలు సందేహాలను నివృత్తి చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని అరికట్టి, మెరుగైన సరఫరా అందించడంపై ట్రాన్స్‌కో పుత్తూరు ఈఈ, స్థానిక ఏడీలు, ఏఈలకు పలు సూచనలు ఇచ్చారు.

పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలి



అంగన్‌వాడీని సందర్శించిన ఉమ, బాబుయాదవ్

కేవీబీపురం, ఏప్రిల్ 11(ఆంధ్ర జ్యోతి): వసతి గృహ విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని బీజేపీ నాయకురాలు కండ్రిగ ఉమ చెప్పారు. మాతృవందన యోజన కింద మహిళలకు రూ.5వేలు, ఆయుష్మాన్ భారత్, మేరేటూగావ్ ఛలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కోవనూరు ఎస్సీ బాలుర వసతిగృహం, అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు.అంగన్‌వాడీలు పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని, గుడ్లను ఆమె పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు బాబుయాదవ్, కోవనూరు బూత్ అధ్యక్షుడు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి సత్యవేడు

బడుగు బలహీన వర్గాల దైవం జ్యోతిరావుపూలే



శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు





శ్రీకాళహస్తిలో జ్యోతిరావుపూలేకు నివాళులు అర్పిస్తున్న టీడీపీ బీసీ విభాగం నాయకులు, బీజేపీ నేతలు కోలా ఆనంద్ తదితరులు



నివాళులు అర్పిస్తున్న కోట వినుత తదితరులు



సత్యవేడులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం జ్యోతిరావుపూలే అని టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాలతో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ పూలే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కూడా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేశారని కొనియాడారు. టీడీపీ నాయకులు పోలూరు శ్రీనివాసులురెడ్డి, రేణుకాదేవి, సుమతి, ప్రతాప్, ఆర్ముగం, మురళి, శివారెడ్డి, నెమళ్లూరు బుజ్జి, మునిరాజాయాదవ్, నింద్ర సుధాకర్, హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని జయరామరావు వీధిలో టీడీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు దశరథాచారి, గాలి చలపతి నాయుడు, వన్నియ కుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి సంస్థ డైరెక్టర్ మిన్నల రవి, మాజీ కౌన్సిలర్ నివేదిత మోరె, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు, బాలాజీరెడ్డి, దొరైరాజ్‌రెడ్డి, దుర్గాప్రసాద్, హరిబాబు, కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్వీ రమణ, రవి ఆచారి తదితరులు పాల్గొన్నారు. ఏపీబీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మునిరామిరెడ్డి, మోహన్, మారి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కాపుగున్నేరి వద్ద గల స్కిమ్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి కరస్పాండెంట్ మిద్దెల హరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డైరెక్టర్ కుమార్, ఎంసీఏ హెచ్‌వోడీ సునీల్‌కుమార్, ఏవో సౌందర్యరాజ, అధ్యాపకులు ఈశ్వరయ్య, రోజా తదితరులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో భువనేశ్వరి, ఉపాధ్యాయులు శోభారాణి, సీఆర్ ఎంటీలు మునిమోహన్, గాంధీ, హేమలత, సిబ్బంది లత, ప్రశాంత్ పాల్గొన్నారు. జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను కొనియాడారు. పేట చంద్రశేఖర్, కావలి శివకుమార్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, రవికుమార్‌రెడ్డి, హేమంత్, జ్యోతిరామ్, సురేష్, ఉదయ్, దుమ్మురాయల్, మణి, నవీన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: కేవీబీపురంలో యాదవ సేవాసంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, చక్రపాణి, సదాశివయ్య, జయరామిరెడ్డి, చెంచయ్య, అజిత్, భూపాల్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు: సత్యవేడులో అంబేడ్కర్ ఆర్మీ వ్యవస్థాపకుడు డాక్టర్ గోపి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి పెట్టారు. పూలే విగ్రహం ఏర్పాటుకు సత్యవేడులో స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బెల్ట్ రమేష్, చిన్న, కుబేంద్రన్, కోనయ్య, యత్రేష్, మురుగయ్య, జ్యోతినాథ్, సురేష్, దిన, వెంకటేష్ పాల్గొన్నారు. ● పట్టణంలోని జ్యోతీరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేణిగుంట: స్థానిక కొత్త చెక్ పోస్ట్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి బీజేపీ, సీపీఎం, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ సభ్యురాలు తేజవతి, చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఎం నాయకులు వెంకటరమణ, హరినాథ్, ఈశ్వరమ్మ, కుప్పస్వామి, భారతి, సుబ్బారాయుడు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తిరుపతి రూరల్ ఈఈ చిన్నరెడ్డెప్ప శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతులు, 11 కేవీ లైన్ల నెలవారీ మరమ్మతులు చేస్తున్న కారణంగా ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి రూరల్, కేవీబీపురం, బుచ్చినాయుడు కండ్రిగ, తొట్టంబేడు, ఏర్పేడు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పిచ్చాటూరు: పిచ్చాటూరు మండల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు.

రేణిగుంట: రేణిగుంట మండల పరిధిలోని ఎల్లమండ్యం తూకివాకం, కరకంబాడి, గురువరాజుపల్లి, గాజులమండ్యం, కుర్రకాలవ, విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో 33 కేవీ, 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లలో మరమ్మతులు, లైన్లకు ఆటంకం కలిగించే చెట్లను తొలగించేందుకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని డీఈఈ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మహిళపై కత్తితో దాడి



చికిత్స పొందుతున్న పూర్ణిమ

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఆస్తి వివాదాలతో పూర్ణిమ(30) అనే మహిళపై సమీప బంధువు దాడి చేశాడు. బాధితురాలి కథనం మేరకు ఏర్పేడు మండలం సీతారాంపేటకు చెందిన పూర్ణిమకు ఎనిమిదేళ్ల క్రితం తొట్టంబేడు మండలం బోనుపల్లికి చెందిన యువకుడితో వివాహం జరిగింది. ఆ తరువాత ఏడాదికి భర్త రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దాంతో కుటుంబంలో ఆస్తి విభేదాలు మొదలయ్యాయి. తన భర్తకు చిన్నాన్న అయిన ఓ వ్యక్తి తరచూ పూర్ణిమతో ఆస్తి విషయంపై వాగ్వాదానికి దిగేవాడు. ఈ క్రమంలో శుక్రవారం మళ్లీ వివాదం చోటు చేసుకుంది. దాంతో కత్తితో తనపై సమీప బంధువు దాడి చేయడంతో స్వల్పంగా గాయపడినట్లు ఆరోపిస్తూ పూర్ణిమ చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వాస్పత్రిలో చేరింది. తొట్టంబేడు పోలీసులు మహిళ ఫిర్యాదుపై విచారణ చేపట్టారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు



గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లతో విద్యార్థులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో శుక్రవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీఎస్‌రత్నం, ఏవో మహదేవన్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఈ శివారెడ్డికి సన్మానం



ఈఈ శివారెడ్డిని సన్మానిస్తున్న గాలి మురళీనాయుడు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి నియోజకవర్గ ఈఈగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివారెడ్డిని శుక్రవారం టీడీపీ తొట్టంబేడు మండలాధ్యక్షుడు గాలి మురళీ నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరి అరెస్టు

సత్యవేడు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): దాడి కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు శ్రీసిటీ ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. సత్యవేడు మండలం అప్పయ్యపాళెంలో ఈ నెల 9వ తేదీ రాత్రి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అదే గ్రామానికి చెందిన వెంకటేశులు నాయుడు ఫొటోలు తీస్తుండగా అతడిపై కొంతమంది దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో వెంకటేశులు నాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. తనపై జరిగిన దాడికి గ్రామానికి చెందిన శేఖర్ నాయుడు, అశోక్, బాలాజీ, అమర్ కారణమని ఆరోపిస్తూ వెంకటేశులు నాయుడు శ్రీసిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన శ్రీసిటీ పోలీసులు అశోక్, అమర్‌లను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు

వరదయ్యపాళెం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): శ్రీసిటీలోని కంపెనీలో విధుల నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ కార్మికుడిని కారు ఢీకొనడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. మండలంలోని పాండూరుకు చెందిన కుమార్ శ్రీసిటీలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం విధులకు తన ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలో శ్రీసిటీలోని ఓ కంపెనీ మేనేజరు కారు వేగంగా ఎదురుగా రావడంతో కుమార్ ఢీకొన్నాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. సత్యవేడు ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు విచారిస్తున్నారు.

అంబేడ్కర్ స్మారక భవనానికి గంగాప్రసాద్ చేయూత

నాగలాపురం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): నాగలాపురం ఈస్ట్ దళితవాడలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మారక భవనానికి టీడీపీ నేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగాప్రసాద్ చేయూతనందించారు. ఆల్ ఇండియా పీపుల్ లిబరేషన్ ఫ్రంట్ (ఏఐపీఎల్ఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 13న స్మారక భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో సూళ్లూరుపేటలోని గంగా ప్రసాద్ నివాస గృహంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో స్మారక భవన పనులకు గాను ఆయన రూ.80 వేలు ఆర్థిక సహాయం అందించినట్లు ఏఐపీఎల్ఎఫ్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ చెన్నైఫోరం అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ శ్రీపతిబాబు, ఏఐపీఎల్ఎఫ్ నాయకులు మునస్వామి, మణి, ప్రశాంత్, గోపి, నెల్సన్ మండేలా, చంద్ర, శ్యామ్, సాండియన్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

నారాయణవనం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): స్థానిక పద్మావతీ సమేత కల్యాణ వెంకన్న ఆలయ సన్నిధి వీధిలో డ్రైనేజీ కాలవలపై అక్రమ నిర్మాణాలను శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. సన్నిధి వీధిలో కల్యాణ వెంకన్న వాహన సేవలకు ఇరుకుగా మారడంతో ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. స్థానికంగా ఉంటున్న నెండుంయన్ ఆక్రమణలపై హైకోర్టులో కేసు వేయడంతో, టీటీడీ అధికారులు స్పందించి ఆక్రమణలకు హద్దులు చూపి తొలగించారు. అలాగే స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవడానికి ఈ నెల 18వ తేదీ వరకు స్థానికులు సమయం ఇచ్చారు. ఒకవేళ అంతకుమించి తొలగించుకోకపోతే తాము హద్దులు చూపిన వరకు యంత్రాల ద్వారా తొలగిస్తామని పంచాయతీ ఈవో తెలిపారు.

సమ్మె విరమించిన కార్మికులు



కార్మికులతో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

రేణిగుంట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తమకు వేతనాలు పెంచి, సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా పంచాయతీ కార్యాలయం ముందు సమ్మె నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు అధికారుల హామీతో సమ్మె విరమించారు. శుక్రవారం తిరుపతి ఇన్‌చార్జి డీఎల్‌పీవో సురేష్ నాయుడు, ఈవో పీఆర్డీ ప్రభురావు, పంచాయతీ కార్యదర్శి మణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ పంచాయతీ యూనియన్ నాయకులతో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేతనాలు పెంచేందుకు అధికారులు రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో, నాయకులు కార్మికులకు నచ్చజెప్పి సమ్మెను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వైఎస్ మణి, కార్తీక్, మురళి, భాను, శ్రీనివాసులు, పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు సుబ్బరాజు, చంద్రకళ, రమణ, పురుషోత్తం, షణ్ముగం, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో పౌష్టికాహార లోపం తగ్గించాలి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పిల్లల్లో పౌష్టికాహార లోపం తగ్గించాలని సీడీపీవో శాంతిదుర్గ అన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని శుక్రవారం శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరు, ఊరందూరు గ్రామాల్లో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లల్లో పౌష్టికాహార లోపం తగ్గించాలంటే తండ్రి కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. పోషక పదార్థాలు గల వస్తువులను ఇంటికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, రేవతి, లీడర్ తిరుపాల్, ఆశా, ఏఎన్ఎం, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేశారు.. మట్టి వదిలేశారు

● జారి పడుతున్న ద్విచక్ర వాహనదారులు



తిరుచానూరు రైల్వే స్టేషన్ ముందు రోడ్డుపై వదిలేసిన మట్టి

రేణిగుంట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రోడ్డును బాగు చేసి మట్టిని వదిలేయడంతో ప్రమాదాలకు దారి తీస్తుంది. వివరాల్లోకి వెళితే.. రేణిగుంట-తిరుపతి మార్గంలోని తిరుచానూరు రైల్వేస్టేషన్ ముందు నగర పాలక సంస్థకు చెందిన డ్రైనేజి వాటర్‌ను సరఫరా చేసే భూగర్భ పైపు దెబ్బతినడంతో నెలలు తరబడి రోడ్డుని ఒక పక్క మూసి వేసి మరమ్మతు పనులు చేపట్టారు. ఎట్టకేలకు పనులు పూర్తి కావడంతో శుక్రవారం రోడ్డును తెరిచారు. అయితే మరమ్మతు పనులు పూర్తి చేసినా మట్టిని రోడ్డుపై అలాగే వదిలేయడంతో శుక్రవారం ఒక్కరోజే పలు ద్విచక్ర వాహనదారులు అక్కడకు రాగానే బ్రేకులు వేయడంతో జారిపడ్డారు. నగర పాలక సంస్థ అధికారులు స్పందించి రోడ్డును శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గడ్డివాము దగ్ధం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెంచురామిశెట్టి కండ్రిగలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివాము దగ్ధమైంది. గూడలవారిపాళెం పంచాయతీ చెంచురామిశెట్టికండ్రిగలో శుక్రవారం సాయంత్రం స్థానిక రైతు వెంకటరమణయ్యకు చెందిన గడ్డివాము నుంచి అకస్మాత్తుగా మంటలు వ్యాపించడంతో స్థానికులు గుర్తించి ఆర్పేందుకు విఫల యత్నం చేశారు. శ్రీసిటీ అగ్నిమాపక సిబ్బంది అక్కడికిచేరుకుని మంటలను అదుపుచేయడంతో పెనుప్రమాదం తప్పింది.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

కావలెను
మీరు 10th క్లాస్ పాస్ అయి ఉన్నారా ! అయితే LIC భీమా సఖీ (జీతం + కమీషన్) కొరకు సంప్రదించండి. AKCS రెడ్డి, LIC of India, Tirupati. Cell : 90599 19948.
AJT - 1140

CHANGE OF NAME
I, YANAMALA VEDAVATHI W/o NELANAKULA VENKATESWARLU R/o Jorepalli, Rapur (M), Nellore (D), AP, have changed my name from YENAMALA VEDAVATHIE to YANAMALA VEDAVATHI (New Name)
AJT - 1139

CHANGE OF NAME
I, AVULA BHASKAR REDDY S/o Late AVULA NARAYANA REDDY, Resident of 13 -143 /A, Madanapalli Road, Palamaner Town & Mandal 517408 Chittoor (Dist) A.P. I have changed My Name from AVULA BHASKAR REDDY (Old Name) to AVALA BHASKAR REDDY (New Name).
AJT - 200958

వధువు కావలెను
తిరుపతి, వయసు 42, ప్రైవేటు ఉద్యోగం, రెండు సొంత ఇండ్లు ఉన్నవి. మొదటి పెళ్లి, కుల పట్టింపు లేదు. మొదటి, రెండో పెళ్లి వధువు పిల్లలు లేని వధువు పర్వాలేదు. వరుడికి వధువు కావలెను. సంప్ర 88863 35559
AJT - 200798

వివాహ పరిచయవేదిక
వివాహ పరిచయ వేదిక 13-4-2025వ తేది, ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 PM వరకు రాయల బలిజ సంక్షేమ సంఘం, పద్మావతి వివాహ పరిచయ వేదిక. AGK బిల్డింగ్, గాంధీ రోడ్డు, తిరుపతి నందు ఆకుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరుగును. సంప్ర. : 87122 33082, 98663 55781, 99127 61533.
AJT - 1128

PLOTS FOR SLAE
6 లక్షలకే తిరుపతి IIT, IISER విద్యా సంస్థల ప్రక్కన ఫైనల్ అప్రూవ్‌తో ప్లాట్లు డైరెక్ట్ ఓనర్ స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 95027 74175 / 79959 92114.
AJT - 1135

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిప్పింగ్ చేయబడును.(బిల్లెర్స్ పోలీస్ డిపార్ట్ మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 227139

ప్లాటు కొనబడును
నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డు, కనుపర్తిపాడు, కాకుటూరు, బుజబుజ నెల్లూరు, ఫైపాడు రోడ్డు ఏరియాలోని ప్లాటు కొనబడును. సం.ప్ర. 93464 48054, 79812 46665
AJR-205744

స్థలం అమ్మకము
Tirupati Near Vadamalapet Toll Gate off NH 205, 2.5 Acrs high rise land, Suitable for School, College any Commercial activites : Contact : 9445253860.
AJG-210708

BUSINESS OFFER
★ లాభదాయకమైన వ్యాపారం ఫ్లై - లేటెస్ట్ టెక్నాలజీ ఫ్యాన్ బీ డ్రైవర్ మెషిన్ స్థాపించండి. ఫ్లెక్సిబుల్ ఉద్యోగ బై బ్యాక్ అగ్రిమెంట్. (Govt. అప్రూవ్) ఫోన్: 8376001873, 9643010487, 8376089771, 011-25920179
AJH-003082

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నష్టపోయినా/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి